The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	GOLKONDA PATRIKA HYDERABAD, Dn. MONDAY 5-11-1934	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

102481

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ ఆశ్వీయుజ బ॥ ౧౩ సోమవారము ౫-౧౧-౩౪ ఫ. { సంచిక ౪౫

సుల్తానుబజారు బాలికల పాఠశాల

ఆరవసంవత్సర నివేదిక

౧౯౩౪ వ సంవత్సరము జానువారిమాసమున, బాలికలకును, యువతులకును ఉన్నతవిద్య మాతృభాషయందు నేర్పుటకై ఉద్దేశ్యముతో కొందరు పరోపకారులచే యీనగరము వరదలి సుల్తానుబజారులో స్థాపింపబడిన బాలికా ఉన్నత పాఠశాలయొక్క ఆరవసంవత్సరనివేదిక మాకు చేరినది. ఇది చాల ఉత్సాహకరముగ నున్నది.

నివేదిక సంవత్సరములో శ్రీరాజాబహద్దరు వెంకటరామారెడ్డి, ఓ. బి. ఇ. గారి అధ్యక్షత్వమున పోషకపాలకవర్గము యీసంస్థను పాలించుచుండుట కేర్పాటుపబడెను.

ఆర్థికము.— యీసంవత్సరమున పాఠశాల స్థాపకురాండ్రలో నొకరగు శ్రీమతి అహల్యాబాయి మల్లన్న గారు ఒక "లక్కీడిప్" ప్రదర్శనమును జరిపి దానివలనవచ్చిన ద్రవ్యముతో పాఠశాల సహాయార్థము శాశ్వతనిధి నేర్పరచిరి మొత్తము రూ ౧౦౦౦ లు, లక్కీడిప్" ప్రదర్శనమువలన వచ్చెను ఇంతేగాక డాక్టరుమల్లన్న మున్నగువారుకూడ యీశాశ్వతనిధికి విరాళముల నొసంగినారు. వారిలో శక్తిహైదర్ నవాబు జంగు బహదర్ గారును, నవాబు ఫఖురుల్ ముల్కు బహదరు గారును చేరియుండుటవిశేషము. ఎట్లయినను శాశ్వతనిధికి గాను మొత్తము రూ ౨౦౦౦ లు వసూలయ్యెను. ఇంకను నాగ్యావరూపమున గోస్వామి ధనరాజగిర్జి గారివల్లను శ్రీమహారాజా (చించోళి సంస్థానము) గారి వల్లను రూ ౨౫౦లు కొలక్షను ఇయుండెను, రూ ౧౯౫౦ లు శాశ్వతనిధిక్రింద రఘునాథమల్లు బ్యాంకులో ఫిక్సుడు డిపాజిటుగా నాటికి సంవత్సరమునకు రూ ౭ ౮ క్సైజు వడ్డీపై నిలువయుంచబడెను.

వివాహకట్నములుకూడ కొన్ని చేర్చబడినవి. వానిలో కొన్ని రాబోవు నివేదికలో ప్రకటనకై యుంచబడినవి పెద్దమొత్తము శ్రీయుత రామచంద్ర నాయకుగారి వివాహసందర్భమున ఒసంగబడిన రూ ౨౫౦లు.

మొత్తము సంవత్సరాదాయమునకు చందారూపమునగాని, విరాళరూపమునగాని ద్రవ్యసహాయము చేసినవారికి కృతజ్ఞత తెలుపబడినది

విద్యార్థులు.— నివేదన వత్సరారంభమున ౧౨౫ విద్యార్థులుండిరి; పూర్వవత్సరారంభమున ౭౬ మందిమాత్రమే. సంవత్సరాంతమున ౧౫౭ మందియుండిరి. ప్రతిదినము సగటున దాదాపు ౧౧౦ మంది హాజరైరి. ఇట్లు హాజరుతగ్గుటకు కారణము మశూచికవ్యాధి ప్రాబల్యమని చెప్పబడినది. విద్యార్థినులందరికి ఉచితముగా మందులిచ్చుటచే మేలైనది.

సంవత్సరములో ౨౪౧ రోజులు పాఠశాలపని జరిగెను. సెలవుదినములలోకూడ ప్రత్యేకముగ కొన్నితరగతుల విద్యార్థినులకు పాఠములు చెప్పబడెను.

"ఈసంస్థయందు జాతిమత భేదములేక అందరును చేర్చుకొనబడును. వివాహితలు, అవివాహితలు, వితంతువులు, అందరును లాభముపొందుచున్నారు. ఈపాఠశాలయొక్క యుపయోగమును పట్టణముయొక్క చుట్టుపట్లులందేకాక దూరస్థలములగు జిల్లాలవారుకూడ తెలిసికొనుచున్నారు."

నివేదన వత్సరమున నొక బాలికానవసతిగృహము స్థాపింపబడెను. అందులో మొత్తము ౧౧ మంది విద్యార్థినులును యీపాఠశాలలోనే చదువుచున్నారు. వీరు బీదరు, వరంగల్లు, కరీంనగరము, నల్లగొండ, మహబూబునగరము, మెదకుజిల్లాలనుండి వచ్చినారు

ఈపాఠశాలనుండిపునహాలోనున్న మహిళావిశ్వవిద్యాలయమువారి ప్రవేశపరీక్షకై పంపబడినవారందరిలో ఆరుగురు పూర్తిగా ఉత్తీర్ణులైనారు యిద్దరు ఒకవిషయములోను, ఒకరు మూడువిషయములలోను మరల పరీక్షయియవలసియున్నారు క్రిందితరగతులనుండి (అనగా ౧వస్టాండర్డు మొదలుకొని ౫వ ఫారమువరకు ౯ తరగతులలో) మొత్తము ౧౨౪ మందిపరీక్షకు హాజరైరి, ౯౧మంది గెల్చిరి,

గ్రంథాలయాభివృద్ధి చాల బాగున్నది. సంవత్సరాంతమున ౧౧౬౪ పుస్తకములుండెను పూర్వ సంవత్సరాంతమున ౬౭౨ మాత్రమే యుండెను. శ్రీయుత నాంపల్లి గోపీ శంకరవర్మగారు మొత్తము రూ ౨౫౦ల తెలుగుపుస్తకములను బహూకరించియిచ్చిరి పాఠశాలలోని బాలికలు నెలకు నొకఅణా చందానిచ్చి పుస్తకములనుయింటికి తీసికొనిపోయి చూచెదరు. గౌరవగ్రంథపాలకురాలుగ పనిచేసి చందాజాబితాను వ్రాసిపెట్టినట్లు యితరవిధములగ్రంథాలయవిషయమునసాయము చేసినట్టియుహాజనులకు కృతజ్ఞత తెలుపబడినది

విద్యార్థినీసంఘము ద్వారా ప్రతివారమునసభలను జరుపుచు నేయుండిరి. పునహావిశ్వవిద్యాలయము స్థాపకులగు ప్రొఫెసరు కార్వేగారిజన్మోత్సవసభ మున్నుదాదాబాయి నౌరోజీ గారి జన్మోత్సవసభ మునిర్వహించినారు.

పాఠశాలకుసొంతగృహముసిద్ధముగానున్నాది. హైద్రాబాదు పురపాలకసంఘమువారిచే ఆలోచనలో నున్నది. అనుకూలముగపరిష్కరింపబడునని

దూరప్రదేశములనుండు బాలికలను గొనితెచ్చుటకై శ్రీయుత టి, రామచంద్రరావుగారు తమమోటారు బండిని నామమాత్రపు కిరాయపద్ధతిపైనిచ్చుటయేగాక ఆసంబంధమైన ద్రవ్యమునుకూడ పాఠశాలకేయిచ్చిరి.

సంగీతమునందును, శారీరకారోగ్య శాస్త్రములందును, కుట్టుపనిలోను, ఇంకను యితరవిషయములలోను ఏమిగాని వేతనములేక యుచితముగా బాలికలకు విద్యనేర్పినవారికి కృతజ్ఞత తెలుపబడినది. తుదకు తత్కాలికములోనే యుద్యోగములో పనిచేయుచుండు యుపాధ్యాయ వర్గమునకును కృతజ్ఞత తెలుపబడెను ప్రభుత్వసహాయమునకై చేయబడినప్రయత్నములింకను ఫలించలేదు

అభ్యుదయ స్త్రీలను యుపకరించు యితరవిద్యావిషయములను నేర్పుటకు ద్రవ్యలోపముటంకమైనను కార్యదర్శులు స్త్రీవిద్యాభిమానులసహాయమును ముఖ్యముగా అంగ్లేయుల విరాళములకై ప్రార్థించుచున్నారు.

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ

చిత్తు నియమావళి

[పరిశీలనార్థము ఈ క్రిందివానిని ప్రకటించనైనది]

ప్రారంభ విషయములు

౧. ఈ మహాసభకు "నిజాంరాష్ట్రాంధ్రమహాసభ" యను పేరు. ఉర్దూభాషయందిదిని "ఆంధ్రకాన్ఫరెన్సు ముల్కి-సర్కారి ఆలి" అనియు ఇంగ్లీషులో "ఆంధ్రకాన్ఫరెన్సు హెచ్.ఇ.హెచ్. దినైజాము డమినియన్సు" అనియు వ్యవహరించవలయును.

౨. ఈ మహాసభయొక్క యుద్దేశములీక్రిందివి:—

(అ) నిజాంరాష్ట్రములోని యాంధ్రులలో పరస్పర సహానుభూతిని కలిగించి వారియభివృద్ధిమార్గముల నిర్ణయించుట.

(ఆ) ఈ రాష్ట్రములోని యాంధ్రులయొక్క యవసరముల, కష్టములను దెల్పి, మొత్తము రాష్ట్రములో బహుళసంఖ్యాకులగు యాంధ్రుల సమిష్టియభిప్రాయము నిర్మింపయత్నించుట

(ఇ) రాష్ట్రములోని యాంధ్రప్రాంతము సంపూర్ణాభివృద్ధి పొందునట్లు సర్వవిధములగు ప్రయత్నములను ప్రోత్సహించుట.

౩. పై యుద్దేశములను నెరవేర్చుటకై అవలంబింపబడు సాధనోపాయములివి.—

(అ) సంవత్సరమునకొకసారి సాధారణముగా మహాసభను రాష్ట్రములోని యాంధ్రప్రాంతమున నొకచోట సమావేశపరచుచుండుట.

(ఆ) ఆంధ్రప్రాంతములోని జిల్లాలలో క్రమక్రమముగా జిల్లాసభలను సమావేశపరచుట

(ఇ) మహాసభయొక్క తీర్మానములనమలులో బెట్టుటకును, సంవత్సరము పొడుగునను తదుద్దేశములవ్యాపింప చేయుటకును [illegible]

(ఈ) పై సాధనోపాయములను సమర్థవంతముగా నడిపించుటకు, నిజాంరాష్ట్రాంధ్ర యభివృద్ధికి [illegible] వినియోగించుటకు తగినవిధమున "ఆంధ్రనిధి"ని ఏర్పరచుట.

౪. ప్రతిసంవత్సరము జరుపబడు మహాసభయొక్క సమావేశము స్థానికమగు ఆహ్వానసంఘముయొక్కయు యాజమాన్యమున స్థాయీసంఘముయొక్కయు అదుపులో జరుపబడును

II ఆహ్వానసంఘము

౫. ప్రతిసంవత్సరము మహాసభ జరుపబడు నెచ్చటనో అచ్చటివారొక సంఘమును "ఆహ్వానసంఘము" అను పేర స్థాపించుకొనవలెను.

౬. "ఆహ్వానసంఘము" నందు [illegible] సభ్యులుగ [illegible] అధ్యక్షుడు [illegible] ఆహ్వానసంఘము [illegible] కార్యనిర్వాహకవర్గము [illegible]

౭. ఆహ్వానసంఘము [illegible] ప్రతినిధులు [illegible] నిర్ణయముండవలెను. ఇట్టి సభ్యులకు సభాస్థలమునందు ప్రత్యేకస్థానము నేర్పడియుండవలెను

౮. మహాసభ [illegible] ఆహ్వానసంఘమువారు [illegible]

౯. మహాసభ [illegible] తీర్మానములు [illegible] ఆహ్వానసంఘముయొక్క కార్యనిర్వాహకసంఘము [illegible]

౧౦. మహాసభ [illegible] అధ్యక్షుని [illegible] ఆహ్వానసంఘ [illegible]

౧౧. మహాసభయొక్క కార్యక్రమము [illegible] ఆహ్వానసంఘమువారిదే. కాని మహాసభాధ్యక్షుని అభిప్రాయము [illegible] విషయములను "విషయనిర్ణయసభ" [illegible] ఆహ్వానసంఘము [illegible] కార్యనిర్వాహకవర్గముతో [illegible]

III ప్రతినిధులు

౧౨. నిజాంరాష్ట్రములోని ఆంధ్రులందరును, స్త్రీ పురుష భేదములేకుండ, వయసున ౧౮ సంవత్సరములకు మించిన వారు, ఒకరూపాయ చెల్లించి మహాసభలో ప్రతినిధులుగా చేరవచ్చును. ఈ రూపాయను "ప్రతినిధిరుసుము" అని చెప్పవలెను.

వివరణ:—(౧) పై అంశములోని నియమమును సడలించియుండుట ఆహ్వానసంఘమువారికిని ప్రతినిధులకుగల యధికారములపై ఆధారపడియున్నది.

వివరణము (౨) నిజాంరాష్ట్రమున స్థిరనివాసులై ఆంధ్రము మాతృభాషగాగలవారును నిజాంరాష్ట్రమునందు స్థిరనివాసముగల ఆంధ్రులమని చెప్పుకొనువారును, "ఆంధ్రులు"గా గణింపబడెదరు.

౧౩ ప్రతి ప్రతినిధియును, నిర్ణీతమైయున్న ఫారమును పూర్తిచేసి దస్కతుచేసి రసీదును, తరువాత టికెట్టును పొందియుండవలెను.

౧౪ ప్రతినిధికి (అ) విషయనిర్ణయసభలో సభ్యుడుగా నెన్నుకొనబడుటకును (ఆ) మహాసభలో విషయములను ప్రతిపాదించుటకును, ఆమోదించుటకును, బలపరచుటకును, సవరణను ప్రవేశపెట్టుటకును, ఆమోదించుటకును, బలపరచుటకును, (ఇ) సభలోని బహుజనాభిప్రాయమునుసారము ప్రతినిధులుగా నిర్ణయింపబడుటకును, (ఈ) విషయనిర్ణయసభవారి తీర్మానములనుసరించి మహాసభలో నుపన్యసించుటకును, అభిప్రాయమునిచ్చుటకును (ఉ) స్థాయీసంఘసభ్యునిగా నెన్నుకొనబడుటకును అధికారముండును.

విషయ నిర్ణయసభ

౧౫. ఈ సభలో క్రిందివారగు గరిష్ఠసంఖ్యాకులగు ప్రతినిధులుందురు:—

(అ) మహాసభాధ్యక్షుడు, ఆహ్వానసంఘాధ్యక్షుడు, స్థాయీసంఘ కార్యదర్శి	౩
(ఆ) హైదరాబాదు, సికింద్రాబాదులు	౧౦
(ఇ) ఆంధ్రజిల్లాలు (ప్రతి జిల్లాకు (౬) చొప్పున)	౪౮
(ఈ) ఇతర జిల్లాల ఆంధ్రులు	౩
(ఉ) మహాసభద్వారా నెన్నుకొనబడువారు	౧౦
(ఊ) అధ్యక్షునిచే పేర్కొనబడినవారలు	౧౦
మొత్తము.	౭౦

౧౬. ఈ సభలోని సభాసదుని ఏదైన ప్రతిపాదనగాని, సవరణగాని ఓడిపోయినపక్షమున, ఆ ప్రతిపాదనను చేసినవారు మహాసభలో ప్రవేశపెట్టుటకు అట్టి భాగమునకు అవకాశము కలదు.

౧౭ యీ సభకు మహాసభాధ్యక్షుడే అధ్యక్షుడుగాను, స్థాయీసంఘకార్యదర్శియే కార్యదర్శిగాను పనిచేయవలెను.

౧౮ ఈ సభయందు నిర్ణయించబడిన కార్యక్రమమును భిన్నముగాగాని అధికముగా గాని మహాసభయందు జరుపరాదు.

మహాసభ

౧౯. విషయనిర్ణయమునగు తీర్మానములు అధ్యక్షపీఠమునుండియే ప్రవేశపెట్టబడి యంగీకరింపబడవచ్చును.

౨౦ ప్రతితీర్మానమును ఒకరు ప్రతిపాదించుటయు, ఒకరామోదించుటయు, అవసరమైనచో ఒకరు గాని యెక్కువమందిగాని బలపరచుటయు జరుగవచ్చును

౨౧ ప్రతితీర్మానము బహుజనాభిప్రాయము ననుసరించి అంగీకరింపబడినట్లు ప్రకటింపబడును. ఏదైనతీర్మానమునకు అనుకూల ప్రతికూలాభిప్రాయములు సమానసంఖ్యాకముగానున్నచో అధ్యక్షుడు [illegible] తీర్మానము అంగీకృతమగును.

౨౨. వ్యక్తిగతముగా నొకరినిగాని, ఒక కులమునుగాని దూషించు న్యాయమైన యవకాశమియ్యవలెను.

౨౩ సవరణ ప్రవేశపెట్టునప్పుడు ఆమోదము [illegible] సవరణను మరల ప్రవేశపెట్టి [illegible] నవకాశమియ్యరాదు.

౨౪. ఏ యుపన్యాసమునకైనను, వక్తకైనను అధ్యక్షుడు సమయము నేర్పరచవచ్చును, కాలమును నిర్ణయించవచ్చును తగ్గించవచ్చును, పొడిగింపవచ్చును

౨౫ సభాచర్యల క్రమబద్ధమునగాని ఆక్రమబద్ధమునగాని [illegible] అధ్యక్షునిది, అయనవిర్ణయము [illegible] సభ [illegible]

౨౬ సభాచర్యలందు జరుగుచున్న ఏదేనిక్రమభంగమును, ప్రతినిధియగువాడు లేచినిలబడి అధ్యక్షునికి సూచించవచ్చును. అట్టిసందర్భములందు, క్రమలోపము(Point of order) అనిఅధ్యక్షుని కెరిగించి, వారియాజ్ఞను పొందినపిమ్మట వివరములు తెలుపవలయును

౨౭. ఏదేనివిషయమునచర్చచాలునని ఏ ప్రతినిధి తలచినను వానిచేయి చర్చచాలును, (Closure) అని ప్రతిపాదించవచ్చును

౨౮. ఒకతీర్మానము పూర్తికానిదే వేరొకటిమొదలుపెట్టరాదు.

౨౯. సభాచర్యల సందర్భమున, అసభ్యముగా ప్రవర్తించినసభాసదుని అవతలికంపు అధికారము, అధ్యక్షునకు కలదు.

౩౦. సభాధ్యక్షుని యనుమతిలేనిదే [illegible] మాటలాడరాదు.

స్థాయీసంఘము

౩౧. మహాసభయొక్క తీర్మానముల నమలులో బెట్టుటకును, తదుద్దేశముల వ్యాపింపజేయుటకును మహాసభ యొక స్థాయీసంఘమును ఎన్నుకొనవలెను. అట్టి స్థాయీసంఘము మరుసటి మహాసభయొక్క సమావేశము పూర్తియగు వరకు అధికారములో నుండగలదు.

౩౨. స్థాయీసంఘమున క్రిందిసభాసదులుందురు

(అ) మహాసభాధ్యక్షుడు, అధ్యక్షుడు

(ఆ) ఉపాధ్యక్షుడు

(ఇ) ప్రధానకార్యదర్శి, సంయుక్తకార్యదర్శి.

(ఈ) కోశాధికారి

(ఉ) హైదరాబాదు, సికింద్రాబాదుల కొక్కొక్కరు.

(ఊ) ఎనిమిది ఆంధ్రజిల్లాలకు ఒక్కొక్కరు చొ॥

౩౩. ఈ సంఘముయొక్క సమావేశములు సంవత్సరములో నప్పుడప్పుడు అవసరమునుబట్టి జరుపవచ్చును. ప్రయాణికవసరము [illegible] అభిప్రాయములు తెలుపవచ్చును.

౩౪ సంఘకార్యాలయము ప్రధానకార్యదర్శి యుండు చోటనే యుండవలయును.

౩౫. స్థాయీసంఘము తన పాలనాకాలమునందలి నివేదికను సిద్ధపరచి తరువాత మహాసభవారి కర్పింపవలెను.

౩౬. స్థాయీసంఘ సభాసదులలో మూడవవంతువచ్చిననే సభాకార్యములు జరుపవచ్చును.

౩౭ తగినంతమంది సభాసదులు రానిచో ఆ సభ వాయిదావేయబడి మరల జరుపునప్పుడు నైన నిర్ణయింపబడిన సంఖ్యానిర్బంధము లేకనే పనిచేయును.

ఆంధ్రనిధి

౩౮. స్థాయీసంఘము వారు సంవత్సరము పొడుగునను చేయవలసిన కార్యనిర్వహణమునకై "ఆంధ్రనిధి" యను పేరిట కోశనిధి కోశాధికారియొద్ద నుండును.

౩౯. స్థాయీసంఘమువారిచే తయారు చేయబడిన ఆదాయవ్యయపట్టిక (Budget) ననుసరించి వ్యయములు ఆనిధి నుండి కార్యదర్శి వ్యయము చేయవచ్చును. కాని బడ్జెటును మించిగాని ఇతరవ్యయములు చేయవలసివచ్చినప్పుడు స్థాయీసంఘమువారి యంగీకారము పొందవలసియుండును. [illegible] ౧౦౦ లకు మించని వ్యయము కార్యదర్శి స్థాయీసంఘమువారి అంగీకారమును వడసి [illegible] వ్యయము చేయవచ్చును.

నియమావళిమార్పు

౪౦. ఈ నియమావళియందు మార్పుచేయ దలచినచో సభ్యుల [illegible] ప్రత్యేక సంఘమువారి యొక్కయు స్థాయీసంఘమువారియొక్కయు, యాలోచనతో మహాసభవారి యంగీకారము పొందవలయును. అంగీకరించు మహాసభలోని ప్రతినిధులలో మూడింట రెండువంతుల [illegible] అట్టిమార్పు జరుగగూడదు.

ఆర్యసమాజ పరిచారకనియామకము

(ఢిల్లీ వర్తమానము)

ఢిల్లీలోని సార్వజనిక ఆర్యప్రతినిధిసభవారు హైదరాబాదు నిజాము సమాజస్థితిని గూర్చి ౧౦ రోజులలో నివేదిక నంపుటకు ప్రముఖవ్యక్తులలో [illegible] వారికి నీ [illegible] కాలములో పరిచారకనియోగించినారు.

రేడియోద్వారా ప్రకటనము

నిజామ్ కాలేజి నీరసం కం [illegible] విద్వాంసులగు పరిశోధనలను హైదరాబాదు నాజరు గారిచ్చిన ఉపన్యాసము రేడియో ద్వారా ప్రకటింపబడెను.

అరవముదయ్యంగారి షష్టిపూర్తిమహోత్సవము

గతబుధవారము ఉదయము దివాన్ బహాదర్ అరవముదయ్యంగారు, యం. బి., ఇ. గారి షష్టిపూర్త్యుత్సవము స్టేషన్ రోడ్డులోనుండు గవర్నమెంటు [illegible] భవనములో వైదికవిధానము ప్రకారము జరిగెను. అనేకులు గొప్పగొప్పవారు ఆహ్వానితులై వచ్చియుండిరి. ప్రధానమంత్రియగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దూర్ యామిన్ సల్తనత్ గారు దయచేసియుండిరి.

జాబులు

చచ్చినవాండ్లకు శ్రాద్ధము

వైద్యభాస్కర పి. వి. వరదాచార్యులు

గోలకొండపత్రికలో ప్రకటింపబడిన పైశీర్షికలవ్యాస మునకు నాజవాబేమనగా:—

మనువుచే నియమించబడిన పంచమహా యజ్ఞములలో మొదటిది పితృయజమని వ్రాసినారుగాని ,,అధ్యాపనంబ్రహ్మ యజఃపితృయజ్ఞస్తుతర్పణం'' ఇట్లుమనుస్మృతి ౩వ అధ్యాయము ౭౦వశ్లోకమున వ్రాయబడియున్నది. ఆ ప్రమాణమును బట్టి మొదటిది బ్రహ్మయజ్ఞము, రెండవదిపితృయజ్ఞముఅని తేలుచున్నది.ఇదియునుగాక ఆర్యసమాజికుల పంచమహాయజ్ఞవిధి అనుపుస్తకము వారిదగ్గరకలదు,దానిలో ,,అథతృతీయఃపితృయజ్ఞః'' అని వ్రాయబడియున్నది. కనుకపితృయజ్ఞము మనుసిద్ధాంతప్రకారము రెండవదియు, దయానందునిసిద్ధాంతముప్రకారము మూడవదియుఅయినది. ఇదియునుగాక వినుకినపురాణములోను మనుస్మృతిలోను యీరీతిచెప్పబడి యున్నదని వ్రాసిరిగాని యేఅధ్యాయములో, యేశ్లోకములో యిట్లుచెప్పబడియున్నదో వ్రాయలేదు.

వ్యాసకర్త లిట్లనుడివిరి:—

,పితృయజ్ఞము రెండువిధములు ప్రథమముశ్రాద్ధము,ద్వితీయముతర్పణము పితరులకుశ్రద్ధతో సేవచేయుట శ్రాద్ధము, వారిని,తృప్తిచేయుటతర్పణమనబడును ఆర్యసమాజము వారికి పౌరాణికులకు యీవిషయములో భేదముకలదు. ఆర్యసమాజము దీనంతయేమనగా, శ్రాద్ధము,తర్పణము బ్రతికియుండినవారలకే చెల్లును గాని, చనిపోయినవారలకు కూడాలదు.'' వ్యాసకర్త పౌరాణికులనిచాలగ వ్రాసినారు కాని సనాతనధార్మికులలో ద్వైతాద్వైతవిశిష్టాద్వైతులు మొదలగు మతస్థులుగలరు గాని పౌరాణికులనువారు ప్రత్యేకముగ నెవ్వరును లేరు. పురాణముల ద్వారా, ప్రపంచములోనుండు మానవులకు, వేదార్థముల తెలియజేయువారిని పౌరాణికులందురు, పౌరాణికులనుపద ఓకమపమునుసూచింపదు. వీరలు ,,ఇతిహాసపురాణాభ్యాం వేదార్థముపబృంహయేత్'' అనునార్యోక్తిననుసరించి వేదములలో సూక్ష్మరూపముగ చెప్పబడినధర్మములనే పురాణములు, భారతము మొదలగుఇతిహాసముల ద్వారా విశదపరచుచున్నారు.

యీపురాణములలో నవరసములనుఅచ్చటచ్చట సమయానుగుణ్యముగ పొందుపరచిరి. రసములను అలంకారములను తెలుసుకొనజాలనివారలు పురాణములను నిందించుటకు మంచిపనిగాదు. ప్రామాణికములుగ నొప్పుకొనబడు పురాణములేవే వికలవోఅవన్నియునీతితోడను, అధ్యాత్మవిద్యతోడను నిండియున్నవి. సమర్థులగువారు వాటినిగ్రహించగలరు.

ఆర్యసమాజికులు బ్రతికియున్నతలిదండ్రులకుశ్రాద్ధము, తర్పణము,చేయవలెనని చెప్పుచుందురు. అయితే పరంపరాగత ఆచారముచేతనేమి, పెద్దలుచెప్పుమాటలచేతనేమి, వేదములు, ధర్మశాస్త్రములు, పురాణములు మొదలగునవి చెప్పుప్రకారమేమి, చచ్చినవారికేశ్రాద్ధము,తర్పణముయుక్తమైనవి. యీ వేదప్రమాణములజూడుడు: ,,త్వమగ్నే యీడితోజాతవేద వాక్షా వ్యానిసురభీణికృత్వాప్రదాపితృభ్యః॥ అథర్వవేదము ౧౮–౩–౪–౨,,[అగ్నే–ఓఅగ్నిదేవ జాతవేద–నీవు,యీడితః–స్తుతిపొందినవాడవు,జాతవేదః–మరియుమాతృతికెందినపితరులయేయే యోనులందునయోక్కడెక్కడవుందురో అసంగతినిను బాగుగా తెలియుదుగావన, హవ్యాని–మేము యిచ్చిన హవ్యపదార్థములను, సురభీణికృత్వా–సుగంధితములగునట్లు చేసి, పితృభ్యః–పితరుల ప్రదాయయామా.)

,,పితృణాంలోకమపి గచ్ఛంతుయేమృతాః,, అథర్వ ౧౮–౪–౪౮ (యే–యెవరు,మృతాః,,–చచ్చువారో వారలు, పితృణాం–పితరులయొక్క–లోకం–లోకమునుగూర్చి,గచ్ఛంతు–వెళ్లెదరు గాక. ఇట్టివేదప్రమాణాలనుబట్టికూడ చచ్చినవారలకేశ్రాద్ధము, తర్పణము,చేయవలెనని విశ్వయముగ తేలుచున్నది. వేదములననుసరించి ఇతిహాసములు గూడ చచ్చినవాండ్లకుశ్రాద్ధములను చేయవలెనని బోధించుచున్నవి. మహాభారతాంతర్గతమగు భగవద్గీత, పతంతిపితరోహ్యేషాంలుప్తపిండోదకక్రియాః,, (అర్జునవిషాదయోగము ౪౨వ శ్లోకము.) అని చెప్పవది: మరికొన్నిఅంశములు ముందుచర్చింపబడును

తృతీయాంధ్రమహాసభ

తృతీయాంధ్రమహాసభ ఖమ్మంమెట్టునందు తేది ౯–౧౦–౧౧– బహమన్ ౧౩౪౮ ఫసలీ తేదీలలో సమావేశమగునని గోలకొండపత్రికలో చూచితిని. ఖమ్మముపురవాసుల లోకలగినకలవరములంతర్థాన మయ్యెనని వినుటకుసంతసము.

మహాసభయొక్క కేంద్రస్థానమున సమావేశమగుచున్నది కావునకదు త్రయ్యప్రయాస లావశ్యకము. తగినంత ద్రవ్యసహాయము పురవాసులగు వర్తకులచేకొనవలసి యుండును. ఇంతవరకు పురవాసుల భూరివిరాళములపట్టిక గోలకొండయందు ప్రకటింపబడలేదు.

ఆహ్వానసంఘము వారు తాలూకాహుజూరునగరు సూర్యాపేటలయందును విరాళములపర్యటనప్రారంభించిరి. ఆ తాలూకాలవారును తగురీతిగా సన్మానించిరితమయుత్సాహమును కెలిబుచ్చి మహాసభకై సహాయముచేసిరి

మహాసభకేవలము ఒకతాలూకాసకాని యొక మండలమునకుగాని కేమాత్రము సంబంధముకలిగినదికాదు. నిజాము రాష్ట్రమునందుగల ప్రతిఆంధ్రవ్యక్తికిని సంబంధముకలదిని, కావున నిజాంరాష్ట్రాంధ్రులందరును తమశక్తి వంచనలేక ద్రవ్యసహాయమునను పారిశ్రామికముగను సాయముచేసి తమగౌరవమును కాపాడుకొందురని నా దృఢవిశ్వాసము.

మహాసభసమావేశసమయమున పలువురు సుప్రసిద్ధ ఆంధ్రనాయకులుప్రతినిధులు, ప్రేక్షకులు దూరదూరమునుండి యేతెంతురుగాన వారినితగురీతిగా గౌరవించి వారికి వసతులు యేర్పరచుటకు ఆహ్వానసంఘమువారికి సహాయముగా ఇదివరలో నెలకొల్పబడిన బాలభటసేవాదళములవారు తమదళముల సహాయిచ్చేసి సర్వకార్యములను నిర్విఘ్నముగా యుత్సాహముతో నెరవేర్తురని ప్రార్థన

ఇదివరలో నవరాష్ట్రమున వేరువేరు మండలములయందు రెండుమహాసభలు సమావేశమాయెను. తత్సభలయందు పలువురాంధ్రయువకులు సేవాదళముల నెలకొల్పి దేశసేవసలిపిరి. దీనవారికెంతయనుభవముకలిగెను అట్టి పూర్వానుభవమును ప్రస్తుతతృతీయాంధ్రమహాసభయందు వినియోగించెదరనినమ్ముచున్నాను.

సభాసమావేశమునకు కొలదిదివసములుమాత్రమే మిగిలియున్నవి ఆహ్వానసంఘము వారికిసహాయముగా పురవాసులను సభామంటపనిర్మాణము మొదలగుకార్యములలో పాల్గొనితమఖమ్మంమెట్టునగరమునకు శాశ్వతకీర్తిని చేకూర్తురుగాత.

ఇట్లు

హుజూరునగరము ౨౪–౧–౪౪ } తడకమళ్ల వెంకటశేషగిరిరావు

సమకాలికాభిప్రాయములు

"స్వతంత్ర, అస్వతంత్రజాతుల విద్యావిధానము"

* * * * *

స్వతంత్రముగల యూరోపుఖండపు దేశములలోనుఅస్వతంత్రతపాలుపడిన ఈజిప్టు హిందూదేశములలోను విద్యావిధానము (నపాబెతాలీం) ఏయేవిధముగానున్నదో, ఈ జిప్టు దేశపు గొప్పవిద్యాధికుడు ,,వహాదత్'' అనుపత్రికలో నిట్లు పోల్చిచూపినాడు,—

యూరపు ఖండములో—ముఖ్యముగా ఇంగ్లాండులో మొట్టమొదట నేర్పబడు విషయములివి: (౧) మన మెవరము, ఎట్టివారముగా నుండవలయును' (౨) మనదేశమునుగూర్చి మనమెందుకు గర్వించవలెను' [౩] మాతృదేశమునకై మనకర్తవ్యమేమి? [౪] దేశాభిమానము [౫] ఎట్టి ఆపదవచ్చినను అడుగువెనుకకు పెట్టగూడదు [౬] యూనియనుజాకు (ఆంగ్లపతాకము) యొక్క మహాత్త్వము [౭] స్వతంత్రత, దాస్యము వీని తారతమ్యము [౮] స్వాతంత్ర్యము నెట్లుసంపాదింపవలెను? ఎట్లుదానిని నిలుపుకొనవలయును? [౯] దేశసేవ ప్రతిఇంగ్లీషువానికి విధియైయున్నది.

ఇక, దీనికివిరుద్ధముగా మనపిల్లలకు నేర్పునదేది'

౧. ఒకటి మొగపిట్టవకటి ఆడుపిట్ట ౨. పిల్లి ఎలుకల కథలు ౩. బట్టలు పరిశుభ్రముగా ఉంచుకొనవలయును. ౪. తలిదండ్రులు గురువులు, వీరి అధికారములు. ౫. రాజాజ్ఞకు విధేయులమై యుండవలయును. ౬. ఈప్రపంచము ధర్మశాలవంటిది (క్షణభంగురము) ౭. పెద్దలమాట వినవలెను. ౮. చిలుక గోరువంకల కథను మొ॥.

ఇదిగాక చరిత్రలలో మనకు నేర్పబడు విషయములు చాల అవమానకరములు ఇంగ్లాతిడులోను, ఇండియాలోను విద్యావిధానములు వేరువేరుగానున్నవి. ఇంగ్లాండులో క్రియాపూర్వకమైన (ప్రాక్టికలు) విద్యనేర్పెదరు, ఇక్కడమా జనూఖర్చు. కనుకనే ఇచ్చట డిగ్రీ (పట్టములు) పొందినను స్వప్రయోజకత్వమువల ద్రవ్యమును ఆర్జించు యోగ్యతకలుగదు. ఉద్యోగము (నౌకరీ) చేయుటతప్ప మరి ముకపని చేతగాదు. కనుకనే ఇప్పటికాలమున పట్టభద్రులగువారు జీవనాధారమునులేక నౌకరీలకై తిరిగి తిరిగి వేసరి నిరాదరణ పాలగుచున్నారు.''

జిల్లాల వార్తలు

తృతీయాంధ్ర మహాసభ ఖమ్మము

ఇదివరకు ప్రకటింపబడినది.	౧౧౪౪
సువర్ణాపురము (రు. ౩౭)	
మ. రా. చెరుకూరు శేషయ్యగారు	౪
,, ,, హనుమయ్యగారు	౨
,, భోగాపురపు వీరయ్యగారు	౨
,, పసుపునేటి నాగయ్యగారు	౫
,, నారనయ్యగారు	౫
,, కంచం సత్తులుగారు యాదవ	౫
,, మొగ్రమేకల వేంకయ్యగారు	౬
,, ,, పుల్లయ్యగారు	౩
,, ,, మల్లయ్యగారు	౧
,, తోట వేంకయ్యగారు	౧
,, కొట్టె రాజయ్యగారు [హరిజన]	౧
,, ఉండేలు వేంకయ్యగారు [హరిజన]	౨
శ్రీమతి చింతల ముత్తలింగమ్మగారు [హరిజన]	౫
ముదిగొండ (రు. ౨౭)	
మ. రా. వడ్డెం లక్ష్మినరసయ్యగారు	౧౫
,, రావులపాటి నరసింహారావుగారు	౪
,, మ్మరి శేషయ్యగారు	౪
,, రామ కృష్ణయ్యగారు	౪
మిట్టగూడెము (ముదిగొండశివారు) రు. ౩౯	
మ. రా. మందపు లక్ష్మినరసయ్యగారు	౧౦
,, బసవోజి అప్పయ్యగారు	౨
,, యలమద్ది రామయ్యగారు	౧౦
,, కొమ్మూరి నరసయ్యగారు	౪
,, తోటకూర పాపయ్యగారు	౬
,, తొండుపునూరి గోపయ్యగారు	౨
మొత్తము రు.	౧౨౪౭

ఈగ్రామములకు మాతోబత్తుల బసవయ్యగారు పొదిలె అచ్చంగారు పర్యటనచేసిరి వారి ప్రోత్సాహము వలననే పైవిరాళములు వేయబడినవి. ఇందులకు వీరికిని వాగ్దానములొసర్చిన దాతలకును మా కృతజ్ఞతా వందనములు.

ఇట్లు విన్నవించు విధేయులు
ఆ. తీగలంటి రామారావు,
తా. సం. అధ్యక్షుడు.
ఊటుకూరు వేంకటేశ్వరరావు,
కార్యనిర్వాహక సభ్యుడు.

శోక సమావేశము

మహబూబు నగరములోని వకీలుచేసిన మౌ. మహమ్మదు ముజిరుద్దీను సా॥ గారి భార్యయొక్క అకాలమరణమునుగూర్చి తమ విచారమును వెలిపిరి ఈ ముత్తమురాలు ఫకీరులకు, బాల్యలకుచాల ఉపకారము చేయుచుండెను. సభాసదులందరును ఈమె ఆత్మకు శాంతికలుగుటకై భగవంతుని ప్రార్థించుచు శోకతీర్మానము నంగీకరించి దానిని కీర్తిశేషురాలి భర్త గారికి పరామర్శనూపమున పంపిరి. అబౌరువాదుం యీసభజరిగినది.

టోలువన్నువల్ల ఆలేరుకు లాభము

(విలేఖరి)

౨౬–౧–౪౪:—

ఈమధ్య యీగ్రామమున మ. రా. అక్కినేపల్లి జానకిరాంరావు దొరగారి [కొండగడప జాగీర్దారు]గిర్నికి విక్రయమునకుకొలది వస్తుబంధము వచ్చుచున్నవి. యీడ కాడిపేట్, అడ్డి, మొదలగు దొంగలదోపుడులేదు. జన్నాలుభరణు పరిగా యిచ్చుచున్నారు. జన్నాము, సిద్దిపేట, భువనగిరి తాలూకా గ్రామములనుండి బండ్లు ఎక్కువగా ఆలేరుకు వచ్చుటచే ఆయాతాలూకాల వర్తకము స్తంభించి యిక్కడ దినదినాభివృద్ధియగుచున్నది దొరవారి సత్యవ్యాపారమునకు తోడు ఇక్కడ అన్నివసతులు చక్కగనున్నవి.

టోలుపన్నుకై అర్జీలు

జన్నాము భువనగిరి తాలూకాల యందున్నట్లు ఇక్కడకూడా టోల్ ట్యాక్సు హుద్రాజు కావలెనని కొందరు మహాకమ సర్కారీలో ఒకరిపైయొకరు అర్జీలు యిచ్చుచున్నారు. ఎందుకనగా పై తాలూకాలయందు వర్తకము స్తంభించి యిక్కడ వృద్ధిబొందుటచే వారికి అసూయ జనించినది,

బొడ్డెమ్మ పండుగ

ఈగ్రామమునసకలోత్సవములతోపాటు ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమనుండి ౨౪రోజులవరకుబొడ్డెమ్మఉత్సవమును జరుపుట కొంతమందికిఆచారముగానున్నది. అనగా శ్రీమూర్తుల మృత్తికతోరచించి ఆమూర్తులను ఒకకళ్యాణమంటపములో స్థాపించి ప్రతిదినముహరికథాపురాణస్వస్తివాచనాదులతో, ఉత్సవముచేయుట] పూర్వముయీయుత్సవమునచాలమంది పాలుగొనుచుండిరి. ప్రస్తుతముమాత్రముకొంతయనుత్సాహవంతులయిరనుటకు, కాలవిపర్యాసమే. నిదానము ఆయినను బ్ర॥శ్రీ అంబయ్యసిద్ధాంతిగారుసదాధర్మకార్యాసక్తులుకావున, ప్రతిసంవత్సరముయీయుత్సవమునిరరక్షముగాజరుపుచున్నారు. ప్రతిదినమువీరిగృహమునసాయంకాలమునుండి ౧౧గం॥ వరకు శ్రీయుత బ్ర॥శ్రీధరశాస్త్రిగారిపురాణకాలక్షేపము. తర్వాత ౧౧గం. వరకువేదపారాయణము, ౧౧గం నుండి౧౨ వరకు హరికథాగాయనాదులుమాచేవారలకెంతయోఆహ్లాదము కలుగునట్లుజరుగుచుండును. చివరరోజు శ్రీయుతగానవిద్యా విశారదులగు గోవిందరాజులుగారు. బ్ర॥శ్రీ శేషగిరిరావుగారును తమగానవిద్యాచాతుర్యమునుమహానందముగా రాత్రి ౧౦ నుండి౧౨వరకుకనపరచిరి వీరిరువురకెంతయో ప్రశంసనీయులు. తదనంతరము అందరికిఅల్పాహారవిందుజరిగెను ఇటులనె శ్రీయీగ్రామనివాసులు యనుత్సాహపికొంచమునొదిలి ప్రతిసంవత్సరముయీయుత్సవప్రచలనమునుజరుపుటకు బ్ర.శ్రీ. సిద్ధాంతిగారుకూడ యేటేటఅతివైభవముగాకొనసాగించుటకును పరమేశ్వరునిప్రార్థించుచు ముగించుచున్నాను.

ఇట్లు

నిర్మల { బ్ర. శ్రీ. గాడిచెర్ల నారాయణ సిద్ధాంతిగారు.

కొలిపాక

కాలస్థితి

[విలేఖరి]

౨౫-౯-౪౪

ఇక్కడ మొదలు వానలు లేకపోవుటచే రైతులకు చాల యిబ్బందులు కలిగినవి కురిసినవర్షములు ముసురగుటచేపువాసన పైరులనుపాతము [గాదములేకుండినున్నట్లు] చేయు సమయముచిక్కక సస్యములు బాగుగా ఫలించలేదు. చెర్వులలోకి నీరు కొద్దిగవచ్చియుండెను. సాధారణముగావరిపైరులన్నియు పోటులచేత నేవేద్యముచేయుబడెను. కంచెలలో గడ్డికూడ బాగుగా మొలువలేదు.

మాఫీలు

ఇక్కడి రైతులకు ౧౩౫౩ పాలుఖరీఫు ఆపలోమాత్రమే పర్మానుపట్టిలో మాఫీయిచ్చినవారికిసగముజాగీరుదారుగారుఒసగినారు తాబీలోనైతేమాఫీయున్నమాటయేయీ బాకీయలోయెత్తబడలేదు

ఆస్తులజప్తులు

క్రొత్తగా సన్ ౧౩౫౩ పాలుమాత్రమే చాలామంది రైతుల పశువులపంటలజప్తులుచేయుటచేయెందరో బీదలకు పెక్కుకష్టములు వాటిల్లెను గతసంవత్సరముకన్న కరువుగడుహీనస్థితిలోనున్నయీసంవత్సరమునైతుల స్థితి యేమి కానున్నదో యెవ్వరూహింపగలరు?

క్రొత్త తారాజులు

క్రొత్త సన్ ౧౩౫౪ ఫసలికొరకు యీగ్రామములో జాగీరుపక్షమునఁదడివాయిమ్రాజు రూ౨౦ పన్నముగ్తా ౫౦రూ క్రొత్తగాకొటబడెను. వీరిలోఅమ్మబడిప్రతివస్తువునకు కొంతవసూలుగును. అనగా బండిగకిరెండణాలసుంకము, ఇంకచిల్లరవస్తువులు. పచ్చిమిరపకాయలు కూరలు ఫలాదులుకమలపాసులు వగైరావస్తువులన్నిటికి సుంకములపేరటనిర్బంధముగా కాయలు అకులుగుంజుకొందురు.

పన్యము, గుత్తెదారుతప్పయితనుదెవరుఅమ్మినను ౫౦ రూ. జుర్మానావిధింపబడునట. యికముందుఅవ్యాపారిగుత్తాలకులే యెవరియిండ్లలోనసన్యముసేయకూడదనియాజ్ఞ. ఇక రైతులు తమపాగాకును తెచ్చుకొనుటకువెలపై యిచ్చుటకుకూడా నిర్బంధింపబడునేమో తెలియదు. జాగీరుదారిప్పుడైనను తమఖ్రాజాను స్తమపరచిన బీదలకెంతో మేలొనర్చినవారగుదురు.

విద్యార్థుల ఉపన్యాస సభ

మాసాయిపేట,

[విలేఖరి]

మెదకుసర్కిల్ ఇన్స్పెక్టరుగారిఅధ్యక్షతక్రింద పైసభ మహావైభవముగాజరిగెను. బడిపిల్లలు తెలుగు మరియు ఉర్దూ భాషలయందు ఉపన్యసించిరి. తర్వాత సహోపాధ్యాయులగు శ్రీ ఖుమరాజుసాహెబ్ గారు మాతృభక్తి నిరూపించి ఆంధ్రములో మృదుమధురమైనగీతమును పాడిరి. తరువాత సన్ ౧౩౪౩ ఫస్లీలో పరీక్షలో కడతేరినబాలురకు గామపెద్దలనుండి బహుమతులివ్వబడెను.

సంగారెడ్డి వ్యవసాయప్రదర్శనము

ఇచ్చట సర్కారువారి వ్యవసాయక్షేత్రమున అనేక వస్తువులు ప్రదర్శించబడెను. యీప్రదర్శనమును సదరుల్ మొహతము మాలుగారయను కార్యదర్శిగారు వెళ్లిచూచిరి. ప్రదర్శనమున, వ్యవసాయపు ౘాకతపనిముట్లు, పశురక్షణము వాటి సంబంధముగల పనులు, వ్యవసాయమును చెడగొట్టు పురుగుల వానిలో అరించుమార్గములు, ఫలములు, కూరగాయలు ఇత్యాదు అనేకములుండెను. సంగారెడ్డిలో ప్రతివారముజరుగు అంగడినాడే యీసాహసం జరుపబడెను. పల్లెటూరివారు అనేకులు వచ్చిచూచిరి వారికందరికి భోజనాది సౌకర్యములు చేయబడినవి.

పశుప్రదర్శనము

మాలేగాం (ఖాందేశుజిల్లా) లో గుఱ్ఱములయొక్కయు పశువులయొక్కయు ప్రదర్శనము ౧ ఇస్ఫందియారునాడు జరుగును

శ్రీలక్ష్మీ పండ్లపొడి

యీపండ్లపొడి పండ్లనుపరిశుభ్రము చేయుటయేగాక అన్నివ్యాధులపోగొట్టును పొప్పులు, వాపులు, చీముకారుట రక్తపారుట చాలామంచిది. అన్నిచోట్లనుదొరుకును, ఖాళాపినాటా, కొండుతరహాలుప్పన్నవి పొట్లం ౧కి. ఒక అణా సరిసారివాడినవారికే తెల్పును. పోలుసమేజంట్లు, ౧౦సు కమీషనే యేజంట్లు. త్రూపుబజారు. హైదరాబాదు

సప్తాహ మహోత్సవము

ఖానాపురము యీనిజాంరాష్ట్రమందలి హాయిగా యిలాకాలోచేరిన యెల్లడప్ తాలూకాలోనిది. ఇక్కడ ౨౯ ఆజారు ౧౩౪౪ ఫ. మొదలుకొని ౫ దై ౧౩౪౪ వరకు కీర్తిశేషులగు డాక్టరు టి. రాజగోపాలవర్మగారి జ్ఞాపకార్థమై మహావైభవముతో సప్తాహమహోత్సవము జరుగనున్నది. దీని కార్యభారమును కీ. శే. డాక్టరుగారిసోదరులగు టి. ధనుష్కోటివర్మగారు వహించియున్నారు. యీమహోత్సవము కీర్తిశేషులజ్ఞాపకార్థము ఖానాపురమందుకట్టబడిన శ్రీగోపాల ధన్వంతరిమందిరమునందు మహావైభవముతో జరుగును.

పైజెప్పబడిన సప్తాహములో ప్రతిదినము ఈతాలూకాలో పైరగు, ధాన్య. శాఖ, పువ్వు, ఫలములయొక్కయు. ఆవులు, ఎద్దు. గుఱ్ఱములు మొదలగుపశువులయొక్కయు, చీరలు మొదలగుబట్టలయొక్కయు వడ్ల కమ్మరి అవుసలవారి పనిముట్లయొక్కయు, ప్రదర్శనము అనగా "నుమాయిష్" జరుగును. మేలైన వస్తువులకు ఇనాముకూడా ఇవ్వబడును. ప్రతిదినము రాత్రి ౯ ఘంటలుమొదలునీతి, ధర్మబోధ, హరికథాకాలక్షేపముజరుగును.

శ్రీ డాక్టరుగారు ౩౫ సంవత్సరములకు ముందు ఖానాపురమునకువచ్చినప్పుడు,దవాఖానాకొరకు చిన్నగది ఖానాపురములో సీటికాలువ తూర్పుదిక్కున మత్తడిదగ్గర ఉండెను. దానిని పలుపర్యాయములు శ్రీడాక్టరుగారు తనస్వంతధనము ఖర్చుచేసి పునఃకట్టించి దానికి ఉత్తరదిక్కున ఒకతోటయు, దానిచుట్టు ఇటికె కాంపౌండుకూడా కట్టించెను. ఇప్పుడు ఆదవాఖానా సిథిలమైపడియున్నది గాన, అచ్చట హిందు, మహమ్మదీయ బాలికల పాఠశాల కట్టించవలయునని, మన్ను, రాళ్లు మొదలైనవి పోగుచేసియుంచిరి. వారిసదుద్దేశము పూర్తియగుటకుగాను అచ్చట ఒక బాలికా పాఠశాల కట్టుటకు ఈమహోత్సవముయొక్క కడపటి దినము అస్థిభారము (బునియాద్) వేయబడును' మరియు శ్రీడాక్టరుగారు తనజీవితకాలమునందు ఎల్లడప్ గ్రామములోఉన్న "పీర్ల"ను (పంజాలను) ఖానాపురమునకు తెప్పించి వాటికొరకు మహబూబ్ అలిసాబు సవారుగారి ఇంటివెనుకటి భాగమున ఒకముక్కభూమికొని అచ్చట ఒకగది కట్టించి అందులో పీర్లనుస్థాపించెను. ఇప్పుడు అచ్చట పీర్లనుపెట్టుట వదలుకొన్నారు. కాబట్టి ఆస్థలములో ఒకచిన్నగృహము నిర్మాణముచేసి అందుకుగాను వచ్చు ప్రతిసంవత్సరపుబాడిగ మొత్తమును, శ్రీడాక్టరుగారుప్రతిసంవత్సరమహోత్సవములో ఒక్కహిందు, ఒక్కక్రైస్తవ, ఒక్కమహమ్మదీయ అనాథ బాలుని, బాలిక, విధవపోషణార్థము వంతుప్రకారము ఖర్చుచేయబడును. మరియు,బీదజనులు పైరుపెట్టుకాలమందు ధనములేకయు, విత్తుచల్లుడకు ధాన్యములేకయు, సాహుకారులవద్దపోయి అప్పుఅడిగితే సాహుకారులు వాకలు తమకు ఇష్టమువచ్చినట్లు హెచ్చువడ్డికైననులేక తామిచ్చినధాన్యమునకు రెండంతలుధాన్యము పంటమీద ఇచ్చుటకు ఒప్పిక తీసుకొనుచున్నారు. ఇందువల్ల బీదజనులు కూటికి వస్త్రమునకుకూడా చాలక సదా బీదవారినలై యుండెదరు అని తెలిసి, శ్రీ డాక్టరుగారు అత్యంత వ్యాకులపడుచుండిరి గనుక ఇట్టిబీదల కష్టనివారణముకొరకు అతిస్వల్పవడ్డిమీద పైరువేసేకాలమందు బీదలకుఅప్పు ఇచ్చుటకు "శ్రీగోపాల బీదజనబ్యాంకు" అనుపేరట ఒకబ్యాంకును, మరియు బీదజనులకు సరియైనధరకు కొలతతక్కువలేకుండ ధాన్యములు అమ్ముటకు ఒక "శ్రీగోపాల అన్నపూర్ణఅంగడి" యును పైజెప్పబడినదినము స్థాపింపబడును. మరియు, చదువవలసిన బీదలకొరకు తమకు పనితీరినపుడు ఉచితముగ చదువుకొనుటకు "శ్రీగోపాలసరస్వతీ వాచనాలయము"ను, బీదస్త్రీలు, అనాథవిధవలు, మొదలగువారు తమకు కూలిదొరకని దినము అప్పుడు కుట్టుపనులు, తదితర చేతిపనులు నేర్చుకొనుటకు "శ్రీగోపాలనసూయ ఆశ్రమము" అను పేరట ఒకస్త్రీ శిల్పశాలయు, స్థాపింపబడును. మరియు డాక్టరుగారు ఆజన్మబ్రహ్మచారిగా యుండిరిగాన తదనుగుణజ్ఞాపకార్థము "శ్రీగోపాల దేవేంద్రనాథ బాలబ్రహ్మచారి ఆశ్రమము" కూడా స్థాపింపబడును.

ఈధర్మకార్యస్థాపనాలయము లన్నియు, ఈతాలూకా తహసీల్దారుసాహెబుగారి అగ్రాసనాధిపత్యముతో జరుగును.

ముఖ్యసూచన! పైజెప్పబడిన మహోత్సవమునకు ఈఎల్లడప్ తాలూకాలోచేరిన ఖానాపూర్ మస్కాపూర్ సుర్దాపూర్, బాదక్ కుర్తి, గంగాపురము, దిలావర్ పూర్, సతక్ పల్లి,ఎల్లాపురము,శెల్లాల్, దస్తూరాబాద్, సెట్టిపల్లి, గోడలపంపు, బావాపూర్,బీర్ నంది, పెంబి, పెద్దాపూర్, ఎక్బాల్ పూర్,రాజూరా,మొదలగుగ్రామజనులు, పటేలుపట్వారీలు, తదితరరైతులు అందరుదయచేసివచ్చి ఆత్మానందముపొంది, నన్నుకృతార్థునిగాజేయగోరు,

ఖానాపురము } ౧౫ ఆజూర్ } ౧౩౪౪ ఫ. }

మీకృపాభిలాషి

టి. ధనుష్కోటివర్మ.
శ్రీ డాక్టరుగారి తమ్ముడు
గవర్నమెంట్ పెన్షనరీ
నళీఫాయాబ్, సర్కారెలీ,

పై సప్తాహ కార్యక్రమము

తారీఖు	కాలము	విషయము
౨౯-౧-౧౩౪౪	ఉదయం ౬ గం. మొదలు	
	౩ గం. వరకు	భజన పావనము
	సాయంత్రం౬గం. మొదలు	(యజ్ఞము ప్రార్థన
	౭ ,, వరకు	
	రాత్రి ౭ మొదలు ౯ వరకు	శ్రీ డాక్టరుగారి జీవనచరిత్ర ఉపన్యాసము,, హిందు, క్రైస్తవ, మహమ్మదీయ ప్రముఖుల ప్రార్థన,
౩౦-౧-౧౩౪౪	ఉదయం ౬ గం. మొదలు	భజన, ప్రార్థన, పావనము
	౭ గం. వరకు	తక్ దన సంస్కారములు తె
	౭ గం మొదలు	దఫూర్తి
	౧౦ ,, వరకు	బ్రాహ్మణ క్షత్రియ్యులు, వైశ్య
	౧౦ ,, మొదలు	శూద్రుల భోజనము.
	౧౨ ,, వరకు	బీదసాదల భోజనము.
	౧౨ ,, మొదలు	భజన, ప్రార్థన పావనము
	౨ ,, వరకు	హరికథా కాలక్షేపము
	సాయంకాలం ౬ మొదలు	భజన, ప్రార్థన పావనము
	౭ వరకు	భజన. ప్రార్థన పావనము
	రాత్రి ౭ మొదలు ౯ వరకు	పురాణ కథ.
౧-౨-౪౪	ఉదయం౬మొదలు ౭వరకు	భజన ప్రార్థన పావనము.
	సాయంకాలం ౬ మొదలు	భజన ప్రార్థన పావనము.
	౭ వరకు	బాణసంచు అతిషు బాజి
	రాత్రి ౭ మొదలు ౯ వరకు	హరికథకాలక్షేపము శ్రీదయానంద
౨-౨-౪౪	ఉదయం౬మొదలు ౭వరకు	ద సరస్వతిస్వాముల చరిత్రముపై
	సాయంత్రం౬మొదలు౭వరకు	దిక్ ధర్మమహాత్మ్యముపుపన్యాసము,
	రాత్రి ౭ మొదలు ౮ వరకు	భజన, ప్రార్థన,
	౮ మొదలు ౯ వరకు	యజనము.
	ఉదయం౬ మొదలు౭ వరకు	హరికథా కాలక్షేపము.
	సాయం ౬ మొదలు ౭ వరకు	భజన, ప్రార్థన, యజ్ఞము.
	రాత్రి ౭ మొదలు ౯ వరకు	పటేలు; పట్వారీల, రైతుల సభ
౩,౪-౨-౪౪	ఉదయం౬మొదలు ౭వరకు	(గాడ్ ఫిరజ్ స్) వుపన్యాసము.
	మధ్యాహ్నము ౧ మొదలు	శ్రీనిజాము గారి తదితరరాజకుటుంబ
	౪ వరకు	బీదలఆయురారోగ్యములకుఆండ
౫-౨-౪౪	౫ మొదలు	రు ఏకకంఠముతో ప్రార్థించుట.
	౬ వరకు	ధర్మ కార్యాలయముల స్థాపన.
	౬ మొదలు౭ వరకు	భజన ప్రార్థన పావనము.
	౭ మొదలు ౯ వరకు	హరికథా కాలక్షేపము.

మ. ఘ. వ. ప్రభువుగారికి బందరు యిచ్చుట

ఫెడరేషను రాకముందే హిజ్ మెజస్టీటు బిరుదు

తెనాలిలో కొందరు మహమ్మదీయుల కోరిక

మ ఘ వ ప్రభువుగారికి హిజ్ మెజస్టీబిరుదు ప్రసాదించవలయుననియు వర్తకాభివృద్ధికై మచిలీబందరును మన ప్రభువుగారికి అప్పగించవలయుననియు ఫెడరేషనులో చేర్చక నేపాళదేశమువలె మన రాష్ట్రమును స్వతంత్రరాష్ట్రముగా నుంచవలయుననియు ఇంగ్లీషుఇలాకాలోని తెనాలిలో మహమ్మదీయ ఐకమత్యసంఘమువారు తీర్మానించి, వైసరాయిగారికి ఇజ్జత్తిపంపుకొనిరి. ఈ తెనాలి గుంటూరు జిల్లాలోనిది ఆంధ్రదేశములోనిది

సనాతనధర్మ మహాసభ

వాల్గవసభ ౮ నుండి ౧౨ బహమన్ వరకు నగరమున జరుగును జగద్గురు శంకరాచార్యులు భారతీకృష్ణ తీర్థులుగారు ఎం. ఏ. పండిత వాసుదేవాచారి పండిత బచ్చాలాలు మొదలగువారు వచ్చెదరు

స్త్రీల మహాసభ

నగరమునసభ ౨౫ ఆజూరువాడు పగలు ౩౧ గంటలకు బషీరుబాగులో మిసెస్ సెటుగారి అధ్యక్షతతో జరిగిన సభ దాదాపు ౪౦౦ మంది స్త్రీలుండిరి రెసిడెంటుగారి సతీమణియగు [illegible] వచ్చిరి. [illegible] గొప్పగొప్ప స్త్రీలు [illegible] వచ్చిరి

ఉపాధ్యాయుల సభ

౫, ౬ [illegible] సిటీకాలేజిలో జరుగును ప్రదర్శనము ౮ [illegible] జిల్లాలలోని ఉపాధ్యాయుల [illegible] దీనికిరావచ్చుననియు రొక్కడపోక [illegible] [illegible] బల్దా సదరు [illegible] ప్రకటించినారు

పట్టభద్రుల మహాసభ

౧వతేదీని జరుగుసభ కార్యక్రమము:—
౧వతేది ఉద-౧౦మండి ౧౨-౩౦ సా-౨౩౦ సా-౨-౩౦ నుండి ౬వరకు.
౨వతేది [illegible] ౧౨-౩౦వరకు సా: ౨-౩౦ నుండి ౪-౩౦వరకు
అవగా మొత్తము నాలుగుమావేశములు

మొదటిది

నవాబు [illegible] బహద్దరు: ప్రారంభోపన్యాసము
నవాబ్ ఘౌరివాజ్ జంగు బహద్దరు } : ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము
[illegible] అక్బరలీఖాన్ శాస్త్రు: అధ్యక్షోపన్యాసము
తరువాత గ్రంథ ప్రదర్శనము

రెండవది

తీర్మానము ౧౦ది
దేశీయవిద్య [illegible] సా॥
పట్టభద్రుల కర్తవ్య [illegible] సా॥

నాలుగవది

౧ హైదరాబాదు [illegible] యొక్క [illegible] కాభివృద్ధి
౨ దేశములో [illegible] వెల్లువృద్ధిగావలెను

౩ ఉస్మానియా [illegible] విద్యాలయము, ప్రాకృతిక విద్యావిషయిక భవిష్యత్తు వీనినిగూర్చి అహమదు అబ్దుల్ ఆజీజు అల్లుస్సాలా సా॥ శ్రీనివాసరావుగారు వ్యాసముల జదివెదరు

రెండునిమిషాలుఎక్కడిదక్కడ

౧౧ నవంబరు మహాయుద్ధ విరామదినము కనుక ఆనాడు ౨ నిమిషముల వరకు నిశ్శబ్దత ఉండవలయును దారిలో బండ్లు మొదలైనవికూడ ఆపబడును

రూ. ౬ వేల దొంగతనము

ప్రభుత్వమువారి ప్రచురణశాఖ (మాలూమాతెఆమ్మా) కు అధ్యక్షులగు మౌ అలీయార్ ఖాన్ గారి యింటిలో దొంగతనము జరిగినది రాజన్న అనువాడు పట్టికొనబడినాడు దొంగిలంపబడిన ౬ వేల సొత్తుదొరికినది,

దే భ వామననాయకుగారిగెలుపు

పురపాలకసంఘముయొక్క జింవాల్కాలో వీరు అభ్యర్థులుగానుండిరి వీరికిపోటీగా విఖ్యాత వైద్యులు శ్రీనారాయణదాసుగారు నిలిచియుండిరి వీరిరుపురిలో నాయకుగారికే ఎక్కువవోట్లు వచ్చినందున వాం గెలిచిరి

పట్టభద్రుల ప్రతినిధి

పురపాలకసంఘమునందు పట్టభద్రులపక్షమున అభ్యర్థిగా నవాబు ఘఖునవాజజంగుగారు నిలిచినట్లు ప్రకటించిరి

శాణసంచారుగూర్చి కొత్వాల్ ఆజ్ఞ

[illegible] సడకగట్టి మొదలైన ప్రాంతములగుండ [illegible] సర్కారులో ఒక [illegible] సమీపమందున్న [illegible] సంఘమువారు [illegible] అమ్మ [illegible] ఈవిషయమై అసాయముసంపాదించవలె [illegible] మ ఘ వ ప్రభువుగారు [illegible] ఇట్టి మకానములు ఏకైకప్రత్యేక స్థలములో పెట్టించవలసినదని ఆజ్ఞాపించియుండిరి ఆజ్ఞ చేసినమంచిది [illegible] సర్కారువారు జవాబు [illegible] ఆట్టి మకానములు ఇక్కడనే ఉండవచ్చును

[illegible] కొత్వాలుగారు [illegible] యిచ్చిరి నగరములోపల [illegible] పొందని [illegible] సంబంధమైన వస్తువులు [illegible] అమ్మగూడదు ఇట్టి మకానములన్నియు [illegible] మున్ముందు పై [illegible] ప్రతిరెండు మకానములకు నడుమ కొంచమిడిస్తముండవలయును అచ్చట [illegible] సంచరించినవారు శిక్షకు పాలగుదురు

స్పోర్ట్సు (ఖేలనములు) ఆగుట

వర్షము కురియుటవలన తుది (ఫాయినల్) స్పోర్ట్సు (ఖేలనములు) ఆగినవి ౭ వతేది ఉదయము [illegible] నుండి ౧౧ గం వరకు సాయం ౩మండి ౬ గం వరకు కొలపిర్లయము వేయబడినది

ప్లేగు

౨౫ ఆజూరువాడు మహారాజాగంజలో ౧వ్యాధిగ్రస్తుడయ్యెను ఒకడుమరణించెను

పురపాలకసంఘము ఉపాధ్యక్షుడు

ఈపదవికొరకు ఈక్రింది అభ్యర్థులుగా నిలిచినట్లు తెలియుచున్నది

౧ దేశభక్త వామననాయకుగారు
౨ నవాబ్ బహాదరుయారుజంగు బహాదరు
౩ మౌల్వి అబుల్ హసన్ సయ్యదలిసా॥

శ్రీప్రధానమంత్రి విందు

శ్రీవారి భవనమున ౫ నవంబరువాడు గొప్పవారికి విందు జరుగనున్నది

సిటికాలేజి ప్రాత విద్యార్థులు

వీరి సభయొక్క ప్రీతి భోజనము ౧౨ తేది ౧౩ తేదీ శుక్రవారమువాడు జరుగును

రాజారావురంభా ఎస్టేటువిడుదల

ఈసంస్థానముకోర్టాఫ్ వార్డ్సు క్రిందనుండెను ఇప్పుడు రాజీగజరాబాయిగారివిలాసతుఅయినందున దీనినివిడుదలచేసి ఆవగా వారసులకుఅప్పగించినారు

దారి బత్తెము

అల్బులాగు, అనుప్రోకసంపాదకుడగుఅబ్దుల్ ముతిం అనునతనికిదారిబత్తెముపకై ౧౫౦౦ కల్దారుకూపాయలియియ్యబడినవి ఆవగా శాబకాలుమకువారు యిప్పించిరి

ఉపాధ్యాయుల మహాసభ

యీమహాసభ ౯ ౧౦నవంబరుతారీకులలో నిజామ్ కాలేజీ, ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క ప్రోవైసు చాన్సెలర్ గారియాధ్యక్షతతో సమావేశమగును, యీసందర్భమున విద్యావిషయిక ప్రదర్శనము ఉపాధ్యాయులకుబోధనక్రమము ఉపన్యాసము వారికవివేదికపఠనము అధ్యక్షకోపన్యాసము, ప్రపంచోపన్యాసము మొదలయనవిజరుగును పలువురుగొప్పవారుపన్యసింతురు

స్కూళ్ళస్థలముల మార్పు

చదర్ఘాటు హైస్కూలును నాంపల్లి హైస్కూలును ఇప్పుడున్నయిండ్లలోస్థలము చాలనందున ఉస్మానియా విశ్వవిద్యాలయము పూర్వముండినయిండ్లలోనికిమార్చబడుచున్నవి

యూనివర్సిటీకాలేజి కాలముమార్పు

ఉస్మానియావిద్యాలయవిద్యార్థులసమయము ప్రతిదినము [illegible] నుండి ౧గంటవరకు పెట్టవలసినదని దరఖాస్తుయిచ్చుకొనిరి అందుకై తీర్మానముకావలసియున్నది [illegible] [illegible] విభాగనిశ్చలముచున్నారు

స్త్రీల వసతిగృహము

స్త్రీవిద్యాభివృద్ధిసంఘముద్వారా [illegible] వసతిగృహసహాయార్థమై [illegible] నవంబరునంగళవారమువాడును గోషాస్త్రీలకొరకు ౪నవంబరువాడు సాయంత్రము ౪గంటలవేళయు గౌ రెసిడెంటుగారిపోషకత్వమున [illegible] దినివిర్పాటులపై డబ్బు [illegible] ఆటలు పాటలు [illegible] సంవత్సరము [illegible] గృహమునకై [illegible] వినియోగింపబడును

ప్రవేశమునకు [illegible] పెద్దలకు ౪ అణాలు పిల్లలకురెండుఅణాలు స్థలము రెసిడెన్సి ఆవరణము సుల్తానుబజారు

పురపాలక సంఘము

౨౫ ఆజూరువాడుపగలు ౨౪గం వేళ జయముపొందిన [illegible] ముపొందినట్టియు అభ్యర్థులు అహ్వానింపబడి [illegible] ౧౬ ఆజూరువాడు ఇతరస్థల [illegible] వేయుచుండిన వోటరువోట్లులెక్కించడినవి [illegible] వోట్లసంఖ్యలో కొంతహెచ్చువలజరిగినది ఇంకనుఇట్టివోట్లు ఎంచబడవలసియున్నవి అది ముందుజరుగును

ఆనాడుజరిగినసభలో కార్యక్రమమున్ప్రథమమై [illegible] జరిగినది [illegible] విషయములుగూర్చి [illegible] వారమువాడు ఉదయము ౭ గంటలకేళ ఆలోచింపబడును జరిగినపనియేదనగా కొత్తకమిషనరు [illegible] నాయుడై నుయార్జంగు గారి యోగ్యతావిశేషములుపాగడబడినవి సభ ౧౧గంటలకు సమాప్తమైనది

సంస్కృత పాఠశాల
కోరుట్ల

హైదరాబాదునుండి ప్రథమసంవత్సరపు పరీక్ష మరియు ఉభయభాషా ప్రవీణ పరీక్ష మొదలగువాని రాజకీయపత్రికలలో వాని విద్యార్థులను విద్యాభోజనము నిచ్చి ఉపాధ్యాయులుగారి యుద్యమము ప్రశంసార్హము.

గోలకొండ కవులసంచిక

ఇంతవరకు క్రొత్తగా కవిత పంపిన కవులపేర్లు

౩౪౩ సరపటకవిభట్టు అనంతాచార్యులు
౩౪౪ కొండమాచార్య కవి
౩౪౫ లద్దునూరు వెంకటధర్మారావు
౩౪౬ శివరామశాస్త్రి
౩౪౭ చింతామణి నరసింహాచార్యులు
౩౪౮ మరింగంటి శ్రీరంగాచార్యులు
౩౪౯ చక్రాల శ్రీనివాసరావు
౩౫౦ రంగరాజు వేంకటేశ్వరరావు
౩౫౧ గోవర్ధనము వెంకట నరసింహాచార్యులు
౩౫౨ నటుప్రరి వెంకటాచార్యులు (విల్లందల టపా మండి ఈ పేరుగలవారి కవిత వచ్చినది. గ్రామము తాలూకా మొదలగు వివరములు తెల్పబడలేదు. వెంటనే తెల్పదురుగాక.)

విశ్వబ్రాహ్మణ పౌరమహాజన సభ,

బ్రిటిషుఇండియాలో విశాఖపట్నంజిల్లాలో చేరిన అనకాపల్లిలో ౧౯౩౪సంవత్సరం నవంబరు ౨౫ తేది ఆదివారం మధ్యాహ్నము ౩గంటలకు బ్రహ్మశ్రీ వేదమూర్తి నవకృష్ణాచార్యులగారి తోటలో జరుపబడును.

అగ్రాసనాధిపతిగా బ్రహ్మశ్రీ విశాఖపట్నం వాస్తవ్యులగు రావుసాహెబ్, బ్రహ్మపండిత నాలం రామమూర్తి యం. యల్. టి. యఫ్. యం. యు. గారును, రాజాము వాస్తవ్యులగు శతావధాని, ఆంధ్రవిద్యావాచస్పతి, నటనాటక, సార్వభౌమ శిరఃసాదపీ ఇత్యాద్యనేకబిరుదాంకితులున్న గురు కొమ్మూరు సంగమేశ్వర కవిగారు కోరబడియున్నారు.

ముఖ్యములైన యిందు చిత్తుతీర్మానములు

౧౯౩౪ సంవత్సరం డిశంబరు ౨౯, ౩౦ తేదీలలో పడమట గోదావరిజిల్లా భీమవరంలో జరుగుచున్న మహాసభ జయప్రదము గాజరుప సభవారు తీర్మానించుచున్నారు.

రానున్న ౧౯౩౫ ఆంధ్రరాష్ట్రీయ విశ్వబ్రాహ్మణమహాసభను అనకాపల్లిలో జరుపుటకు శ్రీమతి యీసభవారు నిశ్చయించుచున్నారు.

అతికారునీతితోనున్న విశ్వబ్రాహ్మణ సంఘముయొక్క శాఖోపశాఖలలో నుంచి సహాయమొనర్పవలసినదని వారిని సంఘమువారు ప్రార్థించుచున్నారు:

విశ్వబ్రాహ్మణులు కూడా ఇరుగు పొరుగు ప్రధానజాతులవారివలె స్త్రీ పునర్వివాహము చేయుట విధియని నిర్ణయించుచున్నారు.

విశ్వబ్రాహ్మణ చరిత్రకారుని పర్యటన

శ్రీయుత కె. సూర్యనారాయణ గారిట్లు తెల్పుచున్నారు.

విశ్వబ్రాహ్మణసంఘ చరిత్రముద్రాపకులును, అఖిల భారతీయ విశ్వకర్మకులోద్ధారక సంఘముయొక్క సభాపతియు ఆంధ్రవిద్యావాచస్పతి ఇత్యాద్యనేక బిరుదవిఖ్యాతులునగు బ్రహ్మశ్రీ కొమ్మూరు సంగమేశ్వరకవిగారు గ్రంథము ముద్రింపక ముందు విశ్వబ్రాహ్మణుల శాఖాభేదములు ఆచారభేదములు తక్కినధర్మములు తెలుసుకొనుటకై భారతదేశమంతయు పర్యటనము చేయుదురు. వారివెంట శ్రీమతి దేవి ఈశ్వరమ్మగారును యొకసాయకుమాత్రమే యుండురు. ఆయాదేశములు చూచునప్పుడు ఆయాదేశభాష నెరిగి తెలుసుకొనుటకు తెలిసినవారిని సందర్భానుసారముగా వెంటనుంచుకొందురు. ఈపని వారిస్వంతధనముతోనే చేయనిశ్చయించిరి. ఈపర్యటనము రానున్న భీమవరంసభజరిగిన వెంటనే చేయుదురని తెలియవచ్చుచున్నది. ఇందుకు రు. ౨౫౦౦ లు ఖర్చగునని అంచనావేయబడెను. ఈపర్యటనము ౧౯౩౫ జనవరి నెలలో జరుగనున్నదని తెలియుచున్నాము. ప్రతిపెద్దపట్టణమున కొన్నిదినములుందురు. ముందుముందు ప్రతిపట్టణములో నెన్నిదినములు ఏయే తారీఖులలో నుండునది తెలుగుఇంగ్లీషు పత్రికలద్వారా తెలుపబడును.

సూచన

దీపావళి కారణముచే ఈసారిగురువారమునాడు పత్రికయుండదు.

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ ఆశ్వయుజ బ॥౧౩
సోమవారము

రైతులు

రైతులు సర్కారునకు భూమిపన్ను కట్టవలసిన సమయము సమీపించినది. ఇక రెండు నెలలుమాత్రమే గలదు. పూర్వసంవత్సరములో కంటె ఈసంవత్సరమునందు అప్పుడే రైతులహాహాకారములు మిక్కుటమైనవి. ఏవిధముగ యీ సంవత్సరముశిస్తులను చెల్లించవలయునా యని దిక్కుతోచక యున్నారు. నగరవాసులకు సాధారణముగా కష్టమనిపించు కష్టములలోకూడ యీదేశపురైతు సహనభావము వహించువాడే గాని ప్రభుత్వమువరకుపోయి రక్షణమడుగువాడు కాడు. అట్లు ప్రతిసారియు ప్రభుత్వమువరకు పోయి మొఱపెట్టవలసి వచ్చినచో, యిప్పటికి దేశమునందలి రైతులనేకులు భూములను వదలుకొని యుండెడివారే. ఏలననగా, వారి ఆదాయము అట్టిఖర్చులకు చాలనేచాలదు. అంతవరకుపోవుటకు రైతులకు తగిన సౌకర్యములైనను లేవు. అదంతయు వారికి అధికవ్యయ ప్రయాసభరితమైనపని. కాబట్టి యెటుగాని దిక్కుతోచక పోయినప్పుడేగాని రైతు నోరెత్తడు. దీనినిబట్టి యిప్పుడు రైతులునిర్విణ్ణులై మొఱలుపెట్టుచున్నారనిన, వారికష్టము ! యెంతవరకు పరిణమించియున్నదో ఊహించవచ్చును.

మాసంపుటము ౯, సంచిక ౪౬ లో కరీంనగరముజిల్లా రైతుల స్థితిగతులు దృగ్గోచరమగుచున్నవి. భూమ్యాదాయ శాఖాకార్యదర్శియగు టి. జె. టాస్కరుగారు కరీంనగరములో సంచారముచేయుచుండినకాలమున వారిద్వారా విషయము తెలిసిన రైతులందరు వారు విడియుచోట్లకువచ్చి యీసారి శిస్తులను తగ్గించవలయునని ప్రార్థించు దరఖాస్తుల నిచ్చిరట. కరీంనగరము పట్టణము బాజారులన్నియు రైతులతో నిండిపోయెనట. ఇట్లే మా యితరసంచికలలో నల్లగొండ, కరీంనగరము, నిజామాబాదు, గుల్బర్గా, జిల్లాల రైతుల మొఱలు, కాననగును.

ఈమొఱలన్నిటిలోను కనబడు కొన్నిసాధారణలక్షణములను జూచెదము. ఈసంవత్సరము యింతవరకు చూచినచో మొత్తముమీద సుమారు ౧౪ లేక ౧౯ అంగుళములవర్షము పడియుండును. సరియైన లెక్కలు తెలిసినపుడు దాదాపు యిదేలెక్కకు సమీపించునని తలచెదము. సాధారణముగా తెలంగానా ప్రాంతమునకు ౩౬ అంగుళముల వర్షముకురిసిననేగాని సామాన్యమైన పంటలైనను ఉండవు. ఇకఅందులోసగము కురిసినయెడల యేమిచెప్పవలయును? కురిసినంత కొద్దియైనను సమయమునకు తగినంత అన్ని ప్రాంతములందును సమముగ కురిసినదాయనిన లేదని కనబడుచున్నది. కొన్నిప్రాంతములందు అసమయములో అతివృష్టికురిసి కురిసిన ఫలమే అదృష్టమయ్యెను. మరికొన్ని ప్రాంతములయందు అనావృష్టియేగతియయ్యెను. కొన్నిచోట్ల ఈరెంటికి విపరీతమగునట్లు వ్యవసాయపు పనులకు ఆటంకముగల్గించువిధమున విడువని తుంపురులుపడి ముగిసిపోయెను. సమయముదాటిన తర్వాత మితిమీరినవర్షము, సమయములో వర్షములేకపోవుటయో, ఉండియు పనులను సాగనీయగపోవుటయో—ఇవి యీసంవత్సరపు వర్షలక్షణములు. ఈకారణములచే "ఇదిగోముందు కార్తెలో ఆశయున్నది", "పోనీ, ఈసారికార్తె పంటపండునేమో", అని రైతులు వరుసగాఆశించి ఆశించి తుదకు కానొకటితలచ దైవమొకటి తలచునను కానసమునకు గురియై హతాశులైనారు.

ఇట్లు వర్షవైపరీత్యమునకు తోడుగ నీయేడుపశువుల వ్యాధిప్రాబల్యము రైతుల నిస్సహాయతను మరికొంత బలపరిచినది. ఈపరిస్థితులన్నియు ఆదాదెష్మయారిశాఖవారిచే తయారుచేయబడు కాలమాన నివేదికలలోగూడ బోధపడును. ఆని వేదికలను, యింకను గోధుమలు, వరి, జొన్నలు మొదలగు వివిధపైర్లను గూర్చి అప్పటప్పటిస్థితిని వర్ణించు నివేదికలను చదివినవారికి ఈసంవత్సరము పంటల విషయమై ఆశ గనుపించదు.

ఇదివరకే రైతుస్థితి జాలిగొల్పునట్టిది. అసలు ఈభారతదేశములో సరాసరి ప్రతివాని సంవత్సరాదాయమును అంచనావేసి చెప్పుచు ఆర్థికశాస్త్రనిపుణులగు షాగారు రూ౩౦లు అనిరి. అంతకంటె యెక్కువఅని చెప్పిన సర్ యం. విశ్వేశ్వరయ్యగారి అభిప్రాయమును స్వీకరించినను రూ౫౦లకంటె పైనపోలేదు. ఈమాత్రముతో జీవనయాత్రగడచునా? ప్రత్యేకముగ మనహైద్రాబాదుకు యిట్టిలెక్కలను అంచనావేసిన ఆర్థికశాస్త్రనిపుణు లింతవరకు లేరుగాని కొన్నికొన్ని నిదర్శనములవలనయావద్భారతదేశమున కన్వయించినదే మనరాష్ట్రమునకు అన్వయించునని చెప్పుట యెంతో ఉదారమైనది. భూమ్యాదాయశాఖలో సహాయాధికారిగ నుండిన నవాబ్ మాషుఫ్ యూర్జంగుగారు౧౩౩౭ఫసలీలో రాయచూరుసందలి చిక్సుగూరు గ్రామముయొక్క ఆర్థికదశను పరిశీలించి లోటుబడ్జెటు (ఆదాయవ్యయపత్రమును) చూపించిరట. ప్రతికుటుంబముయొక్క సంవత్సరాదాయము మొత్తము రూ ౨౫౧-౩-౧౧ లుఉండ, ఆంసంవత్సరము రూ ౨౬౦-౧౦-౪ లు ఉండెను. ప్రతివాని సంవత్సరాదాయము రూ ౫౧-౫-౧౦ లు ఉండ, సంవత్సరవ్యయమురూ౫౨-౬-౧లు ఈకొరవపడినదానిని యెట్లుభర్తీ చేసుకొందురు అనుదానిని సమాధానమిచ్చుచు "ఈగ్రామజనులు మొత్తముపై దివాలాయెత్తినారు. ఈగ్రామములో సంవత్సరమునకు ౯ మాసములు జనులు జీవనార్థమై యితరప్రాంతములకు పోవుచున్నారు. పడిపోయిన యిండ్లను కట్టుకొనుటకుకూడ శక్తిలేక యున్నారు'' అని చెప్పబడినది. నాందేడు వరంగల్లు ఔరంగాబాదు, రాయచూరు, ఈజిల్లాలలో స్పెషలుఆఫీసరుగ ఆర్థికపరిశీలనమును జరిపిన కేశవయ్యంగారు కూడ వ్యవసాయము వలన లోటుబడ్జెటునే చూపించిరి. సాధారణముగా ప్రతిరైతు జీవితము సామాన్యముగా గడచుటకు ఆజిల్లాల భూస్వభావమును బట్టియు, అక్కడి వర్షమునుబట్టియు, యితర సౌకర్యములను బట్టియు, అక్కడ ప్రతివానికి అధమపక్షము ౧౫యెకరముల ఖుష్కిగాని, ౫యెకరముల తరీగాని ఉండవలెనని నిర్ణయించబడెను. అయితే అక్కడ నూటికి ౬౦మందికి పైన ప్రతియొకనికి చాలినంతభూమి యేమాత్రము లేదు. కాబట్టి మొత్తముమీద మనరైతుకు అతనిభూమివల్ల వచ్చుసంవత్సరాదాయము జీవితమునకు చాలదని స్పష్టమైనది. ఇందువల్ల అనేకులు రైతులు పంటలు లేనికాలములో కూలిపనులకు పోయెదరు. ఇదియైనను పెద్దపెద్ద కార్ఖానాలుండు పట్టణముల సమీపముననుండు గ్రామాలరైతులకే తక్కినవారికి అప్పేశరణ్యము.

ఈవిధముగ పెరిగిన అప్పులను చూడుడు. పైనచెప్పిన ఆర్థికపరిశీలనఅధికారియే సరాసరి ప్రతికుటుంబమునకు లెక్కలనిట్లిచ్చినారు:

నాందేడు — హాలీరూ ౧౩౯-౩-౮ లు
వరంగల్లు — ,, ౧౦౩-౪-౭ లు
ఔరంగాబాదు— ,, ౧౫౦-౨-౭ లు
రాయచూరు—. ,, ౧౩౦-౨-౬ లు

ఈ అప్పులను తీర్చుటకు భూముల నమ్మవలసియుండెను. భూమివల్ల వచ్చుఆదాయముచాలనపుడు వేరుగతియేమి?

గత మూడునాల్గుయేండ్లనుండి బాధించుచున్న ఆర్థికదుస్థితివలన ఈస్థితి మరింతవిషమించినది. రూపాయలవిలువ హెచ్చుటచే అప్పులు హెచ్చినవి. పంటల ధరలు పడుటవలన రూపాయలలో ఆదాయము తగ్గినది. శిస్తులభారము కూడ హెచ్చినది. ఆర్థికదుస్థితి యిప్పటికిని తగ్గలేదు; పంటల ధరలు యిప్పటికిని అనుకూలముగ లేవు. గతసంవత్సరము కొంతమాఫీలనిచ్చి ప్రభుత్వమువారు తోడ్పడిరి. ఈసంవత్సరము ధరలుచక్కగా అనుకూలించినది లేదుకాని పంటలు శూన్యమైనవి. కాబట్టియే రైతులు ఇదివరకుచరాస్తుల కమ్మి శిస్తుకట్టగా. యిపుడుస్థిరాస్తులనమ్మి చేతికి భిక్షాపాత్ర పట్టవలసి వచ్చునేమోయని భయపడుచున్నారు

ఈప్రకారముగా జీవనము జరుపుకొనుచు భూమిని దున్ని సేద్యము చేయువారు నూటికి ౭౪మంది గలరు. ఈనాల్గవవంతువారు మన ప్రభుత్వమువారి ఆదాయములో నూటికి ౩౭వంతున సమకూర్చువారైయుండ, అట్టివారు నిస్సహాయులై యున్నపుడు వారిని రక్షించుటకై మాఫీలిచ్చుట యెంత అవసరమో స్పష్టము కాబట్టి దయామయులగు ప్రభుత్వమువారు త్వరలో తగినంత మాఫీలను ప్రకటించెదరు గాక. కరీంనగరములో తమను కలిసిన రైతులకు టాస్కరుగారు వారిదరఖాస్తులను సన్నింటిని కమిటీలో పెట్టెదమని మాటయిచ్చిరట. టాస్కరుగారు తెలుగు తెలిసినవారనియు, అందువలన తెలుగు రైతుల కష్టములను గ్రహించగలవారనియు వినుచున్నాము. కాబట్టి మరల కిస్తీలు కట్టవలసినకాలము రాకముందే శ్రీవారు దయవహించి కరీంనగర పరిస్థితులే తెలంగానా యంతటను గలవని గ్రహించి ఈప్రాంతమున తగినంత శిస్తుమాఫీలకై కమిటీవారిని ప్రోత్సాహపరచెదరని నమ్ముచున్నాము.

గౌరవ సభ

మౌల్వీ అబ్దుల్ రహిమాన్ ఖాన్ సా॥ గారు పదవినుండి విశ్రమింతురు. కావున వారిగౌరవార్థమొక ఉపన్యాసపభ సమావేశమగును.

హైద్రాబాదు రాజ్యమునకు హిందువులుచేసిన సేవ

సర్. అక్బరు హైదరిగారి సనదు

హైద్రాబాదుకు వారి నూతన విద్యా విధానము

సిటీకాలేజీ వారి ఉత్సవ సందర్భమున అధ్యక్షత వహించినమన అర్థికమంత్రి పుంగవులగు సర్ అక్బర్ హైదరిగారు హిందూమహమ్మదీయ మైత్రినిగూర్చియు, ప్రస్తుతవిద్యావిధానలోపములను సవరించుటకు తగినమార్గమునుగూర్చియు ఉపన్యసించిరి;—

హిందూమహమ్మదీయ మైత్రినిగూర్చి వారయిట్లు చెప్పిరి.

„నేనిపుడు విద్యార్థులకొకమాట చెప్పవలసియున్నది. మీరందరును మ.ఘ.వ. నిజాముప్రభువుగారి ప్రజలు సంస్థానము మిమ్ములను అనురాగముతో రక్షించినది. అది జ్ఞాపకముంచుకొని సంస్థానముయెడ మీవిధిని నెరవేర్పుడు. మీరెప్పుడు నుసంస్థానముయొక్క శ్రేయస్సునుగూర్చియే ఆలోచించవలయును. హైద్రాబాదుకు శోభావంతమైన భవిష్యత్తును ఆశించవలయును ఆశించుటయేకాదు. అట్టిభవిష్యత్తును సాధించుటకై మీరొకకొంచెము పనిచేయవలయును,

నిజాంరాష్ట్రములో అనేకమతములు, అనేకభాషలు, అనేకజాతులువున్నవి. హైద్రాబాదుయొక్క భవిష్యద్రాజ్యాంగములో అందరికిని సమానములైన హక్కులుగలవని స్మరింపు. హిందువులు, ముసల్మానులు, పార్శీలు, అందరును మ.ఘ.వ. నిజాంప్రభువుగారి మంచి పాలనలో చిరకాలమునుంచిమిత్రులవలె వ్యవహరించుచున్నారు. ఈరాష్ట్రము వెలుపల మతద్వేషములు అధికముగ నున్నవి. అక్కడినుండి ఒకరిని కూడ మీమధ్యకు రానీయకుడు, మతవిరోధము ఉదయించుననుసూచన కనబడగానే వెంటనేదానిని తుడిచివేయుడు. బడి విద్యార్థిగాని, కళాశాల విద్యార్థిగాని అట్టిచెడుగును యెట్లు తీసివేయగలడు? తనహృదయములో ఆటువంటిదానికి చోటీయకుండుటచే తీసివేయగలడు. మీతోకూడ చదువుచుండు విద్యార్థులందరును మాతోడిపౌరులనియు, వారిని మీసోదరులవలెచూడవలెననియు జ్ఞాపకముంచుకొనుడు, వారివిశ్వాసములు ఆచారములు మీవాటికంటె భిన్నములైయుండినను మీరు వారిని గౌరవముతో చూడవలయును. మీరు ఒక వ్యక్తిని, విశ్వాసములను, ఆచారములనుబట్టి అతనిని ప్రేమించుటగాని ద్వేషించుటగాని జరుగరాదు, నడవడినిబట్టి స్నేహద్వేషములుండవలయును, ఏది చెడునో దానినే మీరు ద్వేషించవలయును, మంచిదానిని ప్రేమించవలయును

ముసల్మానులారా, నేను ముసల్మానును కాబట్టియు, మన దయామయులగు ప్రభువుగారు ముసల్మాను మతస్థులు కాబట్టియు, ముఖ్యముగా హైద్రాబాదు ముసల్మాను సంస్థానమని తలచుచున్నారు కాబట్టియు, నేను మీకుగట్టిగా చెప్పుచున్నాను. మీరందరు ఈఒక్క సంగతి మఱువరాదు. మనరాజ్యపరిపాలనా ఉదారబుద్ధి, అనగా మానవులందరును ఒక తండ్రిబిడ్డలే యను భావము [illegible] ఈరాజ్యము ముసల్మాను రాజ్యమే కాదు,

జాతి, మత, వర్ణవిచక్షణ లేకయు లేకుండ నిజాంప్రభువరేణ్యుని ప్రజలకు అందరికిని అభివృద్ధ్యవకాశములు సమానముగ నుండవలయును, అందరిమతములయెడ సహనభావ మేర్పడవలెను. అందరును సంపూర్ణన్యాయము పొందవలయును. అప్పటికిగాని యిదినిజముగ ముసల్మాను సంస్థానము గాదు. ఎప్పటికిగాని జన్మస్థానము విషయములోను రాజభక్తిలోను హిందువులు మీసోదరులని జ్ఞాపకముంచుకొనుడు. మ. ఘ. వ. నిజాంప్రభువుగారి ప్రజలలో హిందువులు తక్కిన అందరికంటెకూడ యెక్కువ సంఖ్యగల్గినవారనియు, భారతీయ సంస్థానములన్నిటిలోను అగ్రస్థానము వహించునంతటిధనమును, కీర్తిని, స్థైర్యమును ఈరాష్ట్రమునకు హిందువులు యెక్కువగా యిచ్చినారు.

హిందువులారా, ఈదక్కను అదృష్టవంతమైనది ఇక్కడ ముసల్మానులకు మీకును అనాదిగానుండిన మైత్రియు కుదురుడు. వారును మీరును కలిసిగాని ఈరాజ్యమేర్పడదు. మీరుయిరువురును కలిసి ముందుమీచేతులలోనికి రాబోవు ఈరాజ్యమును ఇండియాకు అంతటికి ఒకఆదర్శప్రాయమైన దానినిగాచేయుటకు పరస్పరానురాగముతో యత్నించవలయును. ఇండియాకు యిటువంటి ఆదర్శమొకటి అత్యవసరమై యున్నది. ఇండియాలోని పరిస్థితులన్నియు ఇక్కడనున్నవి. మనమిక్కడనుండి యిండియాయొక్క సమస్యను పరిష్కరించి ఇండియాకు అంతటికిని ఆదర్శప్రాయమై మార్గదర్శులముగ నుండవచ్చును.

హైద్రాబాదుయొక్క భావిశోభలో మీవంతు మీసంఖ్యనుబట్టియే యైనచో, మీముసల్మాను సోదరులు అదిమీయోగ్యతకు తగినంతే యున్నవరకు యేమాత్రము ఆక్షేపించరు బైటినుండి విషమును ఈరాష్ట్రములోను మీబుర్రలలో జొరనీయకుడు. మీతోడి పౌరులను సోదరులవలె భావించుచు మీలో ప్రతియొకరును మనకుప్రియమైన యీరాష్ట్రమును ఈపాగు, క్రూరమైన దోషము అనగా మతవిద్వేషదోషము నుండిరక్షించుటకు యత్నించవలయును.

నేను మీకు హైద్రాబాదీయునిగా చెప్పుచున్నాను నేను హైద్రాబాదీయుడ ననుటకు నాకు హక్కుగలదు. ఏలనననేకానేక సంవత్సరములు హైద్రాబాదు రాజ్యమునకును మ. ఘ. వ. నిజాంప్రభువుగారికిని సేవజేసియున్నాను.''

ప్రస్తుత విద్యావిధానమును సవరించవలసిన అవసరమునుగూర్చి వారిట్లుచెప్పిరి.

„ఇప్పుడు వాడుకలోనుండు విద్యావిధానము పూర్వము అప్పటి పరిస్థితులకు తగియుండునట్లు, విదేశములను చూచి అనుకరించబడినది. అదిమనకిక యేమాత్రము తగియుండ లేదని యీవిషయమునుగూర్చి ఆలోచించినవారు గ్రహించియుండిరి. నేనును అనేకసంవత్సరములనుండి తలచుచున్నాను. నాకు తీరికగానుండిన కొద్దికాలములో నేను యిప్పటి అవసరములకు తగినట్టి విద్యావిధానమును యేర్పాటుచేసిన బాగుండునని ఆలోచించితిని.

అనేక సంవత్సరములక్రిందట పంజాబు విశ్వవిద్యాలయముయొక్క కాన్వొకేషను సందర్భమున నేను ఒకవిధానమును సూచనగా వివరించితిని. ఆలోచనఅప్పటినుండి అధికము [illegible] నేనుదానిని [illegible] ముందుకుతెచ్చుటచే నేనుదానిని వాస్తవిక కాలములో [illegible] చూడవచ్చును,

మరియు వాటివిషయములో ఉత్కృష్టమైన పంథాయు హైదరాబాదుకే చేయబడి యుండుటచే నేనావిధానము నిజాంగారి రాష్ట్రములో పనిచేయుచుండ చూడగోరుచున్నాను

నేనుసూచించినదానిలో ముఖ్యవిషయమేమనగా —విద్యలో ఒకదానిపై మరియొకటి యిట్లు ప్రారంభవిద్య, సెకండరీవిద్య, కళాశాలవిద్య అని యిప్పుడుండినట్లు మూడు మెట్లు ఉండుటకు బదులు,—ప్రధానము వృత్తి, కళాశాల మూడురకముల విద్యయుండును. ఉన్నతమాధ్యమికములో దేనికదిసంపూర్ణము. ప్రధానము విద్యార్థి జీవితమునకు పనికివచ్చు శిక్షణ నొసగును. ఇవన్నియు విశ్వవిద్యాలయము యొక్క ఆధీనములో నుండును

ఈవిధానముక్రింద మధ్యరకమునకు అనగా,వృత్తివిద్యలో —వ్యాపారము,సర్కారునౌకరి మొదలగు ఆయావృత్తులకు ఆయావృత్తులకు తగినశిక్షణ నొసగుటకు ప్రత్యేక కళాశాలలుండును. ప్రధానవిద్య ముగించగనే యింజినీరు కావలెనన్నవారు యింజినీరింగుకళాశాలకును,ఉపాధ్యాయులు కావలెనన్నవారు ఉపాధ్యాయకళాశాలకును, వర్తకులు కావలెనన్నవారు వర్తక కళాశాలకును, డాక్టరు కావలెనన్నవారు వైద్యకళాశాలకును యీవిధముగా వారివారి యిష్టమైనవృత్తులకుపోవుదురు. ఒకకళాశాలఏవృత్తి నేర్పుటకు యేర్పడినదో అందులో ఆవృత్తి నేర్పుటకు ప్రత్యేకమైనయేర్పాటులున్నను సాధారణ విద్యయనిమనమిప్పుడనుచున్నదిపూర్తిగా వదలివేయబడదు. ప్రతి విషయములోను విశ్వవిద్యాలయము వారు చదువవలసిన భాగములను నిర్ణయించుదురు, కళాశాలలను తనఖీచేయుదురు, పరీక్షలను జరుపుదురు

ఇంతేగాక—ఇదియీపద్ధతిలోని విలువను సూచించుటకు ముఖ్యమైనయంశము—విశ్వవిద్యాలయమువారు ప్రభుత్వమువారియొక్కయు, వివిధవృత్తులయొక్కయు అవసరములను కనుగొని,యీకావలసినంతమందికంటె యెక్కువమంది ఆయావృత్తికళాశాలలయందు చేరకుండునట్లుగ కనిపెట్టవలయును

యీవృత్తివిద్యలలో కొన్నిటికంటె యెక్కువకళాశాలలకు ఒకచోటనే యేర్పాటుచేయవచ్చును. ఏయేవృత్తివిద్యలలో కొన్నిశాఖలు సమానముగనుండునో వాటినన్నిటిని కలిపిచెప్పవచ్చును.

ఇది నేనుసిటీకాలేజికి చూపుభావిదశ.

అదియిక మీదట యెంతమాత్రము ఇంటర్మీడియేటు కళాశాలగానుండదు. యిక్కడినుండియిక మీదట యెందరును వివిధవృత్తులు నేర్చుకొనబోయెదరు.,

యీపద్ధతివల్లఉపాధ్యాయులందరుతమలో దాము యిప్పటికంటె యెక్కువదగ్గరిసంబంధముగలిగివారి కోరికసమస్యలను యిప్పటికంటె యెక్కువ బాగుగ యరనుజేసికొనగలుగుదురనియు, విద్యార్థులకునిరుద్యోగము తప్పుననియు కాబట్టి యీక్రొత్తవిధానము విద్యార్థులకుసరిపడుననియు హైదరిగారు చెప్పిరి.

తుదకు నిజాంప్రభువుగారికివందనములతో ముగింపబడెను.

ఉద్యోగ విషయములు

మా మీరు మహామహమ్మదు ఖాన్ సాహెబ్ అవ్వలు తాలూక్దారుగారు సెలవుపొందుట చే వారిస్థానమున రాజాధర్మకరణ్ బహద్దరు దివ్యం తాలుక్దారుగారిని తాత్కాలికముగా నియమించియుండిరి ఆరాజా వారి స్థానమున, మా సయ్యదు ఇబ్రాహీం సాహెబ్ తహసీల్దారుగారిని ఇక తహసలులో లక్ష్మినర్సయ్య రిజిష్టరి ముంతజము గారిని యేర్పాటు చేసిరి 3 బహమను ఫస్లి ౧౩౪౪ ఫస్లీవరకు పై తాలూకా దారుగారి సెలవు అంగీకరించబడినది

నాశ్యాపేటటహసీల్దారుగారు సెలవు [ఎలకోజాలు] చ ఆవిలాజారు సన్ ౧౩౪౪ ఫస్లీనుండిఅంగీకరింపబడినది వారి స్థానమునవల్లగొండతహసీల్ పేష్కారున లక్ష్మినరసింహారావుగారిని ఏర్పాటు చేయబడినది

రుస్తుంజీ సా॥ తహసీల్దారు మైసింగు ఒందోలుస్తునుండి ఆందోలు తహసీల్ పై ఏర్పాటు చేయబడినది

సెలవు అంగీకరించబడినది

మా అహమ్మదుల్లాసా॥ జాయింటునాజిం సదరు అదాలతు నూబె జిల్లాగారాము గారి సెలవు 3 ఆబాన్ సన్ ౧౩౪౪ ఫస్లీ నుండి ఆరంభమైనది

పురపాలక సంఘాధ్యక్షునికి ఏర్పరచిన జీతము

పురపాలకసంఘాధ్యక్షులగు నవ్వాబుజమీర్ యారుజంగుబహద్దరుగారికి నెల ౧౫౦౦ జీతము మరియు ౧౦౦ చౌరాకు ర్చులు ఇకసర్కారువారు మోటారుకూడా యిచ్చుటకుఅంగీకరింపబడినది

లావారసు హక్కు

లియాఖతునిసా బేగంసా॥ జాగీరు గ్రామాదు లైవకల్యరాల్ మాధవరావుపల్లి రాయకల్లు రాజపూరు, అమ్మాపూరు ఏల్కాలపాడు,తర్లపల్లి లావారసు సొమ్ము హక్కు వారికే యిచ్చుటకు అంగీకారమైనది

కీర్తన

చ ౨౪ అజారు గౌలీగూడెము రామమందిరములో డాక్టరు పట్టాభివర్ధన స్వామివారు కీర్తన ఆరంభము జేసినారు రాత్రి ౯ గంటల నుండి ౧౦ గంటల వరకు (౫) రోజులు భజనజరుగును, కావున భక్తాదులు వేంచేసి శ్రవణానందము చేయవచ్చును

జననమరణ సంఖ్య

ఆబాన్ నెలలో ౩౯౨ హైదరాబాదులో జన్మించినారు ౩౦౪ గురు యీనెలలోగతించిరి వీరిలో ౯౪ పాలుత్రాగుపిల్లలు ఏడాదిలోపలివారున్నారు

రోగముల వివరము

౧ ప్లేగు
౧౪౧ జ్వరములు
౪౭ విరేచనములు
౩౭౭ ఇతర రోగములు

౫౫౬ మొత్తము మరణించిరి
రమారమి ౧౮-౫౩ ప్రతిదినము
౧౩౯-౪౧ ప్రతివారమని తేలును

వెలువడినవి! హచిన్సు వెలువడినవి!!

"శ్రీకృష్ణలీల"

6 రికార్డుల శెట్టు. అనన్యాదృశ భాగవత పురాణాంతర్గతములగు

శ్రీకృష్ణలీలలు నాటకరూపమున పొందుపరచబడినవి.

గ్రామఫోను ప్రపంచమున నింతవరకు ఇట్టిమాదిరి నాటకపు సెట్టు

రికార్డులను మీరు కనివిని యెరుంగరు



శ్రీమహావిష్ణు సాక్షాత్కారము, శ్రీకృష్ణుని జననము
కృష్ణుని విశ్వరూప సందర్శనము, గోపాలుని మురళీ నినాదము,
గోపికల కోలాటము, గొల్లలహాస్యము
మొదలగు ఘట్టములు కను గట్టినట్లు రికార్డుచేయబడినవి
ఒకసారి తప్పక వినగోరెదము

ఆర్డరు లనేకములు వచ్చుచున్నవి! ఆలసించిన ఆశాభంగము!

ఈ రికార్డులు హచిన్సు డీలర్లందరివద్దను దొరుకును

హచిన్సుఅండ్ కో రికార్డింగుశాఖ

మౌంటురోడ్ మదరాసు

నంబూరి నాగేంద్రరావు, గ్రామఫోనువర్తకులు, సికింద్రాబాదు.

కళాభివృద్ధికి తగినభాష

రవీంద్రనాథ టాగూరుగారి అభిప్రాయము

మద్రాసులోనై యం. సి. ఏ. లలితకళకుసంబంధించిన 25 మంది అక్టోబరు ౩౧ నాడు శనివారమునాడు రవీంద్రనాథ టాగూరుగారిని దర్శించి, 40 నిమిషములసేపు ముచ్చటించిరి. ఆసంవత్సరమున రవీంద్రుని యభిప్రాయ మిట్లుచెప్పబడెను:— "సాధారణముగా కవివాడుభాష యతని ధోరణిపైననే యాధారపడియుండును. పెద్దపెద్ద సమాసములతోకూడినభాష త్వరగా హృదయమునకు జొరదు. వచన ముపయోగించునెడల స్పష్టముగను మాట్లాడుకొనుచున్నట్లును ఉండవలెను. పద్యములో వ్రాసినయెడల ఛందో నియమముల పాటించియేతీరవలెను. వాడుకభాష వ్యాకరణయుక్తము కాదని సంకోచపడ నవసరములేదు. వాడుకభాషకిప్పుడు వ్యాకరణముండకపోవచ్చును, గాని నలుగురు నుపయోగించిన కాలక్రమమున దానికిని వ్యాకరణముతయారుకాగలదు వ్యాకరముభాషతోకూడ మారవలెననుటయు ఖ్యమగువిషయము. వ్యాకరణయుక్తము గానంతమాత్రమునగొప్పకళకు కట్టుబొట్లు లేవనుకొనుట పొరబాటు. కట్టుబొట్లుకలిగి సుందరముగానుండకపోయిన అదిగొప్పకళ అనిపించుకొనియే యుండదు. మన ముపయోగించుభాష సహజముగానుండి వెంటనే హృదయమునకు స్ఫురించుచున్నదా లేదా అనిమాత్రమే చూచుకొనవలెను.

కాంగ్రెసుమహాసభ ఆహ్వానసంఘమువారికి లాభము

కాంగ్రెసు మహాసభకువచ్చిన ప్రతినిధులసంఖ్య ౨౫౦౦ కాంగ్రెసు క్యాంపులలోనున్న ప్రేక్షకులసంఖ్య ౨౫౦౦. బహిరంగ కాంగ్రెసు సమావేశమునకు వచ్చిన ప్రేక్షకులసంఖ్య ౪౦౦౦. శాంతిసైనికులు ౨౦౦౦ స్త్రీశాంతిసైనికులు ౩౦౦ ఆహ్వానసంఘసభ్యులు ౨౦౦౦. వచ్చిన అ. భా. కా. సంఘసభ్యులు ౨౫౦ ప్రచారకులు ౧౦౦౧. పత్రికా ప్రతినిధులు ౭౦౦, కాంగ్రెసు నగరునిర్మించుటకై ౨౪ లక్షల రూపాయలు. టిక్కెట్లవలన వసూలయినసొమ్ము ౨,౪౫,౦౦౦ రూపాయలు. ప్రదర్శనమునకుఖర్చు ౨౫,౦౦౦ ప్రదర్శనశాలకు టిక్కెట్ల అమ్మకము వలన వచ్చినది ౩౦,౦౦౦ రూపాయలు. ఈలెక్కలవలన ఖర్చుపోను ఆహ్వానసంఘమువారికి ౩౦ వేల రూపాయలు మిగిలినట్లు వ్యక్తమగును.

సింహళములో భారతదేశ వ్యాపారము హెచ్చుట

జపానువస్తువులపై కోటానిర్ణయింపబడుటవలన సింహళములో భారతదేశపు బట్టలవ్యాపారము చాల అభివృద్ధి అయినది. అక్టోబరు 22 వ తేదితో ముగిసినవారమందు భారతదేశమునుండి రూ 142, 285 30 విలువగల నూలువస్త్రములు సింహళమునకు దిగుమతిచేయబడెను. ఇంగ్లండునుండి రూ 86 771 69 చేయబడెను. అంతకు ముందువారములో భారతదేశమునుండి సింహళమునకు దిగుమతి చేయబడినబట్టలవిలువ 61,4 8 93 అక్టోబరు 22 తేదితో ముగిసినవారమందు భారతదేశమునుండి సింహళమునకు దిగుమతిచేయబడిన యినుకేపను పట్టువస్త్రములవిలువ రూ 30,157,20 మొత్తమయ్యెను. ఇంగ్లాండునుండి దిగుమతుల విలువరూ 5,13846 మొత్తమయ్యెను జపానునుండి దిగుమతులులేవు

రైతుల గతియేమి?

ఆర్థికమాంద్యము తగ్గిపోయినదా?

ధాన్యపుధరలు హెచ్చినవా? పంటలు బాగుగా పండినవా?

[ఒక రైతు]

రైతు కష్టపడి ఆరుగాలము శ్రమించి కష్టించి తనకుటుంబమునే కాక రాష్ట్రీయులను పోషించవలయును. కాని రైతులది గ్రమింగుటకు అంగరనిద్ధముగా నుందురు. ఉదయము వర్షలేకపోవ యెల్లకాలము అనుకూలముగా నుండదు. ఒకయేడు అతివృష్టి వలనను ఒక సంవత్సరము అనావృష్టి వలనను, నష్టము కలుగుచుండును. దీనికితోడు పశువ్యాధి ప్రబలి గొడ్డుగోదలు నాశనమగుచుండును. సిద్ధముగానున్న పైరులు కీటకములపాలగును. ఇన్నిగండములు గడచి దేవుని దయవలన ధాన్యము తయారుకాగ యాచకులు బలోతేదారులు, బంట్రోతులు, పటేలు కరిణములు, మున్నగువారు పీడించి తమతమ వాటాలు పట్టుకొందురు. మిగిలిన ధాన్యములో మొదట ఒక భాగము భూమిశిస్తుకు సాహుకారునకు, ఒక పాలు తనకుటుంబపోషణార్థము ఉంచుకొనును. ఇదియైనను కాలము అనుకూలముగానుండిననే, లేనిచో తిండికిగూడ సాహుకారుని యాచించవలసినదే.

రైతులు భూమిశిస్తుతోపాటు రూపాయికి ఒక అణా లోకల్ఫండు. అణా మొదలుకొని నాలుగు అణాలవరకు జమాబందిఖర్చులు తప్పనిసరిగా చెల్లించవలయును. దీనికితోడిప్పుడు తాలూకా ప్రధానస్థలమునకు వచ్చినచో బండిపన్ను అంటగట్టబడుచున్నది. ధాన్యమునకు సరియైనధర లేదు. లేకపోయినను ధాన్యము విక్రయించుటకై తెచ్చినచో బండిపన్ను పావులాయిచ్చి తీరవలయును. పాపము రైతులగ్రామములకు సనిసలుగలవా? లేనప్పుడు యితరుల సౌకర్యార్థమైపట్టణముల పారిశుద్ధమునకై ఇచ్చియే తీరవలయును. బ్రిటిషిండియా ఖజానా పూర్తి చేయుటకై అగ్గిపెట్టెలపయి సుంకము చెల్లించవలయును. అధికారుల సౌకర్యార్థమై జమాబందిఖర్చులొసగవలయును. వారి సర్ఫరాహికై పొలము యెండబెట్టుకొని యైనను బండికి యెడ్లనివ్వవలయును కోళ్ళు పంపవలయును, గుర్రములకు గడ్డి పంపవలయును. రైతులపై పడుచున్న భారమంతయు వ్రాయదలచినచో భారతమే యగును.

కాలము అనుకూలముగానుండినప్పుడు ధాన్యమునకు తగినధరలుండినప్పుడు పన్నుల భారము తోచలేదు. సాహుకారులైనను అప్పులనిచ్చుచుండిరి. ఇప్పుడు సాహుకారు పాతఅప్పు రాబట్టుకొనుచున్నాడేకాని క్రొత్తగా చిల్లిగవ్వనిచ్చుటలేదు. యిటీవల జారీచేయబడిన క్రొత్త శాసనము వలన సాహుకారులు భయపడుచున్నారు. పంటలులేవని సాహుకారులు వేసుకొనుచున్నారు. సహకారసంఘములు కలవని అందురేమో? అది నిజమే కాని అట్టిసంఘములను నిర్వహించు కార్యదక్షత రైతులకెక్కడ? తాలూకాలో వారున్నను వానియందుగూడ పాతబాకీలు వసూలుకావనుచు వానిని రాబట్టుకొనుటకే రైతుల భూములను వేలము వేయుట ప్రయత్నింపబడుచున్నది. సహకారసంఘములో అప్పుపుట్టుటకు సంవత్సరమైనను ప్రయత్నింపవలయును యిదియంతయు లెక్కించిచూచిన సాహుకారివద్ద ఋణము తెచ్చుకొనుట మేలని తోచును. ఈవిషయమును ఒకానొకప్పుడు పూర్వము సహకారశాఖాధ్యక్షులుగానుండిన కాలిన్సుగారే సూచించియున్నారు.

ఇవన్నియు దృష్టియందుంచుకొని కాబోలు దయామయులగు ప్రభుత్వమువారు గతమూడుసంవత్సరములనుండి భూమిశిస్తులో కొంతభాగము మాఫీచేసిరి. ఈసంవత్సరముకూడ అదేవిధముగ మాఫీచేయుదురని కొండంత ఆశయుండెను కాని ౧౩౪౨ ఫసలీ ఆదాయవ్యయపట్టిక చూడగ అట్టిసూచన లేమియులేవు. మీదుమిక్కిలి యీసంవత్సరము మాఫీలొసగు అవసరమే కలుగదని ఆర్థికశాఖామంత్రులు ఉపోద్ఘాతమందు సూచించినారు. వీరిట్టి నిర్ణయమున కెట్లువచ్చిరో తెలియదు. కాలపరిస్థితి రిపోర్టులను వారు తిలకించిరోయేమో. అయినను యిట్టిసూచన వారేయాధారముపై గావించిరో మనమూహ్యము. వారు వివరించినచో రైతులకు దుఃఖోపశమనము కాగలదు. అధికారుల వేతనములు ౧౩౩౯ నిర్ణయప్రకారమున్నవి. సేను బందారపుధరలు తగ్గినను వేతనములు తగ్గలేదు ముందెపుడో చేయవలసియున్నదని ఆర్థికశాఖామంత్రులు నిర్వాక్యమొకటి జారవిడచిరి. తగ్గించినచో అధికారుల సహకారము లభించదేమోనని వారికిభయము. రైతులపై ఎంతభారము వేసినను మోయుదురని అధికారులవైపుపోక బీదరైతులపయి దృష్టి ప్రసరింపజేసిరి. ఈసంవత్సరము అగ్గిపెట్టెలపన్నువలన పదిలక్షల ఆదాయము హెచ్చగా, రైతులకొపదిలక్షల మాఫీ అయినను నొసగకూడదా? టోలుగేటుపన్నువలన సుమారొకలక్షరాబడి హెచ్చగా, గ్రామములకు వైద్యసౌకర్యము చేయగూడదా? అంత దూరమేల? ప్రతిగ్రామములో వసూలగు లోకల్ఫండు మొత్తము ఆగ్రామమునందే వినియోగించిన కొద్దిబాగుపడును. సకాలమునకు ఔషధము లభించును, కావున దీనిపై శ్రద్ధవహించువారెవరు?

రైతులు విద్యావంతులగుచో అధికారులఆటలు సాగవు. ప్రతినిత్యము జరుగు దౌర్జన్యములు, అన్యాయములు, జరుగజాలవు. కాని అట్టి అదృష్టమబ్బుట కెన్నిసంవత్సరములు కావలయునో? మనరాష్ట్రమున విద్యాభివృద్ధి గజగమనముగానున్నది ప్రభుత్వమువారు లక్షలకొలది హెచ్చించుచున్నను అభివృద్ధి జరుగుచుండుటలేదు. ప్రారంభవిద్యాభివృద్ధికై ధనము వెచ్చించక ఉన్నతవిద్యపై ఖర్చుచేసిన నేమగును? అట్లైనచో ఇంతలోనే రైతులు విద్యావంతులగుదురనుమాట కల్ల. ఒక అర్థశతాబ్దము పిమ్మట పరిస్థితులుమారినను మారవచ్చును కాని ఇపుడు సాధ్యపడదు.

రైతులకు తండ్రియనదగిన ప్రభుత్వమే దయజూపకుండిన సాహుకారుల నేమని రైతులు అతిమాలుకొనవలయును? భూమిశిస్తుకై అప్పునివ్వకున్న మార్గమేది దారి? పిత్రార్జితమగు భూములకు అలోదకము విడుటయేనా?

ఇకనైనను సమయము మించలేదు. దయామయులగు ప్రభుత్వమువారెన్నియో లక్షలు దానధర్మములకై వెచ్చించుచున్నారు. అట్టియెడ రైతులకొసగు మాఫీ లెక్కలోనిదికాదు. రైతులు బాగుగనుండిననే దేశమునకు సౌభాగ్యము. లేనిచో దరిద్రదేవత తాండవించుచుండును. తినుటకై తిండిలేనిచో వ్యాధులు ప్రబలును. కాన ప్రభుత్వమువారు మాపయి దయవహించి గతసంవత్సరమువలె భూమిశిస్తులో మాఫీలొసగుట అత్యవసరము. లేనిచో రైతులు తాళజాలరు. ఇదికూడ అరణ్యరోదనమేయగునా?

కాలమాన నివేదిక

౨౨ ఆజూరు ౧౩౪౨తో ముగియువారము

శీతోష్ణములు

౫ జిల్లాలలో అక్కడక్కడ కొద్దిగా తుంపురులుపడెను. మొత్తముమీద జిల్లాకొకటింటికి ౦ ౦౨ అంగుళములవంతున కురిసినది. అప్పుడప్పుడు మబ్బులువేయుచు రాత్రివేళ చల్లగా నుండుండెను.

ఖరీఫుపైరు గుల్బర్గా రాయచూరుజిల్లాలలో అక్కడక్కడ వర్షములేనిచాలవంతువలన ఎండుచున్నవి. కొన్నిచోట్ల వాటిని కోతకోయుచున్నారు.

రబీవిత్తుచున్నారు. కరీంనగరు, మెదకు, బాగాత్, గుల్బర్గా రాయచూరుజిల్లాలలో కొలదిచోట్ల వర్షములేనందువలన నష్టమగుచున్నది. నిజామాబాదులో కొలదిచోట్ల మొక్కలు రోగపీడితములగుచున్నవి. కొలదిచోట్ల కోత ప్రారంభమైనది

రబ్బివిత్తుబడి జరుగుచున్నది. కొన్నిచోట్ల పైరు మొలకెత్తుచున్నవి. కొన్నిచోట్ల పెరుగుచున్నవి. అయితే రాయచూరులో వర్షముచాలమి చేవాడిపోవుచున్నవి. కొన్నిచోట్ల విత్తుట యాపబడినది.

నీరు మేత

త్రాగుటకునీరును పశువుల మేతయు చాలినంతయున్నది. కాని గుల్బర్గా రాయచూరులలో కొన్నిచోట్ల మేతతక్కువపడియున్నది, రాయచూరులో కొన్నిచోట్ల త్రాగుటకునీరు చాలదు. ఆయిదుజిల్లాలలో పశువులవ్యాధియున్నది.

ధాన్యముల చిల్లర ధరలు

గోధుములు	హాలీసాగికి	౯౹౦	శేర్లు
బియ్యము	,,	౯	,,
జొన్నలు	,,	౧౩౹౦	,,

మైసూరు రైతులకు ఉపశాంతి

మైసూరుసంస్థానములో రైతుల స్థితిని పరిశీలించి వారికష్టములదీర్చుటకు మార్గములను సూచించుటకై ప్రభుత్వమువారు యింతకుముందొక కమిటీని యేర్పరిచియుండిరి. ఆకమిటీవారు నివేదిక నర్పించినారు. ప్రభుత్వమువారు అందలి సూచనల నామోదించినారు. ఆ రైతులకు నూరుసారూపములకంటె యెక్కువ సహాయమీయబడును. ఈసహాయము ఒకసంవత్సరమునకుమాత్రమే: ఇప్పటి ఆదాయవ్యయపత్రమందు తకావీలకై రూ౫౦౦౦౦౦ ఖర్చువేయుటకు యేర్పాటు చేయబడినది.

క్రొత్త సభాసదుల సభ

ఎన్నికలప్రకారము క్రొత్తసభ్యులు సమావేశమగు పురపాలకసభ కైసెలఖరులో జరుగునని తెలియుచున్నది.

మహాత్ముని గృహపరిశ్రమోద్ధరణ విధానము

అప్పుడే రూ ౨౦ లక్షల విరాళము

గృహపరిశ్రమల సంఘమే యొక్క కార్యవిధానమును మహాత్ముడు సిద్ధపరచుచున్నాడు. ప్రతిగ్రామములోను జనసంఖ్య, ప్రజల జీవితపద్ధతి, ఆ గ్రామమువారు చేయుచుండిన గృహపరిశ్రమలు వీటినిగూర్చిన వివరములు మొదట తెలుసుకొనబడును. భారతదేశమునకంతకును ప్రధానమగు సంఘమొక్కటియుండును. తరువాత క్రమముగా ప్రతిరాష్ట్రములోను, ప్రతిమండలములోను, ప్రతితాలూకాలోను ప్రతిగ్రామములోనుగూడ గృహపరిశ్రమసంఘము లేర్పరుపబడును. గ్రామపునర్నిర్మాణపద్ధతులను మహాత్మునివద్ద నేర్చుకొనినవారిని మహాత్ముడు గ్రామములకుపంపును. ఒక ప్రవీణుని పరిశీలన క్రింద ౫ గ్రామములకు తక్కువగానుండును. ౧౫ గ్రామములకు ఎక్కువగానుండును. ప్రవీణుని సామర్థ్యమును బట్టి యేర్పరుపబడును.

పూర్వము సబర్మతి సత్యాగ్రహాశ్రమమునందుండిన మహాత్ముని శిష్యులు ౪౦ మంది వార్ధాకు చేరువనున్న ౩౦౦-౩౫౦ గ్రామములలో గతఫిబ్రవరి నెలలో సత్యాగ్రహము రద్దుపరచబడినప్పటినుండియును పనిచేయుచున్నారు. ఆశ్రమవాసులలో మరికొందరు గుజరాతులోను కథియవాడలోను పనిచేయుచున్నారు వారు ప్రతిగ్రామములోని కొంతమందికి యీ పద్ధతిని నేర్పుచున్నారు వీరివద్ద నేర్చుకొనినవారిని కొన్నిగ్రామములకు పరిశీలకులుగా నీసంఘమువారు నియమించెదరు. ఈరీతిగా రెండేండ్లపాటు తీవ్రముగా పనిని సాగించుచు గృహపరిశ్రమలను లేవనెత్తుటకు మహాత్ముడు దీక్షబూనినాడు ఇపుడు తిండిలేక మాడుచున్న గ్రామవాసులకు చాలమందికి వీటివలన జీవనాధార మేర్పడును.

గ్రామములలో తయారుచేయబడిన వస్తువులను విక్రయించుటకు భారత పరిశ్రమసంఘమువారు తగినయేర్పాటులను చేసెదరు. గంపలనల్లుట మొదలు వెండిబంగారువస్తువులను చేయుటవరకును మనదేశమునందు గల గృహపరిశ్రమల పట్టికనిపుడు సిద్ధపరచుచున్నారు. పశువులమందలను పెంచుట, పాడివయుట మున్నగు పనులుగూడ నీ పట్టికలో చేర్పబడును.

గాంధీమహాత్మునిశిష్యుడగు నొక కోటీశ్వరుడు గృహపరిశ్రమలనిధికి ౨౦ లక్షలరూపాయిలు చందాయిచ్చెను. నవంబరు నెలలో మహాత్ముడు విధానమును ప్రకటించును.

[ఆంధ్రపత్రిక]

రాకపోకలు

గౌ. రెసిడెంటుగారి రాక

వీరు ౯ నవంబరునాడు హైదరాబాదు వచ్చెదరు. ఇప్పుడు పనిచేయుచున్న రెసిడెంటుగారు తాత్కాలికముగా పనిచేయుచున్నారు

ఇంగ్లాండుకు వెళ్ళియుండిన యీపన రెసిడెంటుగారు ౧ నవంబరునాడు బొంబాయివచ్చి అచ్చటినుండి ఢిల్లీకి వెళ్ళెదరు. ఢిల్లీనుండి హైద్రాబాదుకు ౩ నవంబరునాడు వత్తురు.

డాక్టరు అన్సారిగారు

విఖ్యాత మహాపురుషులగు వీరు నగరమునకు దయచేయుచున్నారు

దారుజరబు నాజముగారి ఆజ్ఞ

వీరుకొన్ని మహాకమాలుల తెలియచేసినదేమనగా పూర్వకాలపు సిక్కాలను ఆయామహాకమాలు కరిగించగూడదు. దారుజరబును నాకమాకుపంపినపక్షమున వారు కరిగించి వెండిగాని దాని వెలకు తగినయాపాయిలుగాని పంపెదరు, లేదా, ఖజానా అమ్మకుపంపి ఇట్టిసిక్కాలను సీకసుదత్తి చేయించి తరువాత దానిని ఏవిధముగా కరిగించదలచెనో అట్లు కరిగించవచ్చును.

గ్రామ పంచాయతీల శాసనము

అక్టోబరు ౨౯నాడు సంయుక్తరాష్ట్ర శాసనసభ సమావేశమయ్యెను. ఎట్టిచర్చలేకయే ౧౯౩౦ వ సంవత్సరపు గ్రామపంచాయతీచట్టమును సవరించు చిత్తుచట్టమును సభవారామోదించిరి. గ్రామములలో నిరోగ్యసమపాయముల కార్యనిర్వహణమును జిల్లామేజిస్ట్రేటుల చేతులనుండి జిల్లాబోర్డులకొసంగవలెనని యీ చిత్తుచట్టములో కోరబడెను.

సంస్థాన వార్తలు

స్త్రీ విద్యాభివృద్ధికై
౫ యేండ్ల ప్లాను

మైసూరు స్త్రీలు సర్కారువారిని కోరుట

మైసూరు మహిళామహాసభయొక్క బెంగుళూరుజిల్లా శాఖవారు స్త్రీవిద్యాభివృద్ధినిగూర్చి ఒకమనవి మైసూరుప్రభుత్వమువారికి పంపుకొనినారు. యీమనవివారుగావించిన యొకతీర్మానము. మైసూరు స్త్రీలలో విద్యావిహీనతను పారద్రోలుటకై ఐదుయేండ్లవిధానమునొందానిని ప్రభుత్వమువారు అవలంబించుటకు వీలగునాకాదా విచారించవలసినదని యీ తీర్మానమందుకోరబడుచున్నది. మరికొన్నితీర్మానములచే చిన్నచిన్న గృహపరిశ్రమలకు ప్రోత్సాహమీయవలసినదని స్త్రీలను, అ నా థ శ ర ణా ల య ము నొ క దానిని, పనివాండ్రకు మంచితగిన గృహ ము ల ను క ట్టించవలెనని పురపాలకసంఘమువారును కోరబడిరి.

కపుర్తలలో మునల్మానుల అల్లరి

కపుర్తల సంస్థానములలోని ఒక భోలానాథ్ గ్రామములో మునల్మానులు సమావేశమై ప్రస్తుత ప్రభుత్వమువారి పాలనను ఆక్షేపించు ఉపన్యాసముల నీయగా సభనంతయు అధికారులు చెదరగొట్టిరి. మహారాజాగారికి మనుమడొకడు పుట్టగా ఆసంతోషములో ఇరువురు ఖైదీలు వదలివేయబడిరి.

ఆల్వారు సంస్థానమునకు మునిసిపాలిటీలు

ఆల్వారు ప్రభుత్వమువారు మునిసిపాలిటీల నొకదానిని తయారుచేసి దానిపై ప్రజాభిప్రాయముల నన్నిటిని ఆలోచించియిపుడు ఆశాసనమును ప్రభుత్వమువారు ఆమోదించినారు. యీశాసనమువలన క్రొత్తగాయేర్పడు పురపాలకసంఘములలో అనధికారసభ్యులు అధికముగానుందురు.

సికారుకు మొదటి పురపాలకసంఘము

సికారు సంస్థానముయొక్క మొదటి పురపాలక సంఘమును రాజాబహాదరుగారు స్థాపించినారు. మురుగుపేటి కాలువల యేర్పాటుకై యీసంస్థకు రాజాబహాదరుగారు రూ. ౨౫౦౦౦ లు విరాళముగ నిచ్చిరి. కొన్నిపన్నులు వసూలుచేసికొనుటకు పురపాలకసంఘమువారికి అధికారము యీయబడినది.

కార్మికుల తగవుల పరిష్కారము

యంత్రశాలలలో పనిచేయువాండ్రకును, వారియజమానులకును తగవుసంభవించినపుడు అతగవును తీర్చుటకు మధ్యస్థసంఘము నొకదానిని యేర్పరచుటకై మైసూరులోఒక శాసనము ౧౯౧౪లో చేయబడియుండెను. యిపుడాశాసనము సవరించబడినది. సవరణప్రకారము యేర్పరచబడు మధ్యస్థుల సంఘములో యజమానులతరపున యిద్దరుప్రతినిధులు కూలివాండ్రతరపున యిద్దరుప్రతినిధులును నియోజించబడుదురు. వారిదరం డేండ్లకాలము అధికారములో నుందురు.

కుక్క కోడియని యరచుట

ఇంగ్లాండులో డాన్సెల్లీసతి కుటుంబముతోగూడ కెంటులో ఒకపట్టణమందు నివసించుటకువచ్చెను. కూడా ఒక కుక్కను ఆమెతెచ్చెను. ఒకనాడు ఆమెయింటిలో వందరితోనుగూడా సినిమాజూడబోయెను. మరునాడుదయము ప్రక్కయింటియామె „ఏమమ్మా నీ కోడిపిల్లల అరుపులతో రాత్రి నాకేమాత్రముగాని నిద్రపట్టలేదు” అని అడిగెను. డాన్సెల్లీసతి ఆశ్చర్యపడెను. „కోళ్లెక్కడివమ్మా నాకు” అనిచెప్పెను. అఖరుకు ఒకరోజు ఆమె భోజనముచేయుచుండగా దొడ్డిలోనుంచి కోడికూత వినబడెను. ఏమిరాయిదియని ఆశ్చర్యముతో చూడగా కుక్క కోడివలెఅరచుచుండెను.

వింతలు, విశేషములు

౬౨ బిడ్డల తల్లి

అంటేరియోలో కౌర్ప్యలితో ఒక స్త్రీకి ఒక్కసారి ౫గురు శిశువులు పుట్టిరి. ఆస్త్రీకి ౨౫ యేండ్లవయస్సు. ఆమె భర్త ఫ్రెంచి కనడాదేశీయుడైనరైతు. అయితేవీరు ౫ గురుబిడ్డలను కనుట ఒకలెక్కలోనిదిగాదు. ఒక టస్కనుదేశీయురాలగు కౌపుయువతి ౬గురు బిడ్డలను ఒక్కసారి కనుటయేగాక మలుసటిసంవత్సరమే మరి ౫గురు బిడ్డలను కనెను. దీనితర్వాత ఆమెను ఒక్కొక్కసారి ముగ్గురుబిడ్డలవంతున రెండుసార్లును నల్గురువంతున ఒక్కసారియు పుట్టిరి. అటుతర్వాతపుట్టిన మరికొందరు బిడ్డలతో కలిపి ఆమెకు మొత్తము ౬౨ మంది బిడ్డలుపుట్టిరి. ౬౨ మంది బిడ్డల ప్రసవించినమరియొకతె ౧౮ శతాబ్దివాటిది ప్రతిసారి నలుగురిబిడ్డలవంతున నాలుగుసార్లును, ముగ్గురేసి బిడ్డలవంతున ౭ సార్లును, ఇద్దరేసివంతున ౧౬ సార్లును కనెను. ఈమె రష్యాదేశీయురాలు.

కోర్టులో దొంగరూపాయలుచేయు శక్తిని చూపుట

అల్లహ వాసవుదుషు మరికొందరును అరెస్టుచేయబడి ముల్తానుజిల్లా మేజస్ట్రేటుయొక్క కోర్టులో చాలానుచేయబడిరి. గామాశెండిని సంపాదించి యిచ్చుచుండ అల్లహ వాసవుదు రూపాయలనుచేసి, వాటినివారు బజారులోయిచ్చిన వస్తువులను కొనుచుండినట్లును వారిపై మోపబడిన నేరము అల్లహ వాసవుదు తాను రూపాయలను చేయుచుండినది నిజమేనని యొప్పుకొనుశక్తిని కోర్టులోచూపుటకు అనుమతి కోరెను. మేజస్ట్రేటుగారు అంగీకరింపగా అతడు ముల్తాను కమిషనరు మొదలగు పలువురు అధికారులయెదుట ఒక్క అర్ధగంటలో రెండురూపాయలను తయారుచేసెను. సర్కారు కోశాధ్యక్షుడుకూడ అవి మంచిరూపాయలని నిర్ధారణచేసెను.

పోలీసులకు దొంగలను పట్టించు గ్రామొఫోను

ఇప్పుడు ఫ్రాన్సుదేశములో యిండ్లలో దొంగలు ప్రవేశించగనే, దొంగలకు ఏమాత్రముగాని తెలియనియకరయే వారిరాకను పోలీసు ఠాణాకు యెరిగించవచ్చును. దీనికిగాను టుప్పావాను ఒక క్రొత్తరకపు అలారం [హెచ్చరిక] యంత్రమును యిచ్చెదను. దీనిపేరు సైరాఫోను. ఈయంత్రమునకు టెలిఫోనుతో సంబంధముండును ఒకవైరు [విద్యుచ్ఛక్తి ప్రవహించునట్టిది] తలుపునైగాని లేక కిటికీపయిగాని లేక ధనముంచు పెట్టెపయిగాని యుంచబడును. ఈతీగెకు ఒక గ్రామఫోనుతో సంబంధముండును. ఆతీగెకు తాకినచాలును. వెంటనే పోలీసుఠాణాలో యేయింటిలో తీగెతాకబడినదో ఆయింటి యజమానియొక్క పూర్తిపేరు, పత్తాలు గ్రామొఫోను రికార్డుగా యేర్పడి వినబడును. ఈ అలారందొంగలు జొరబడినయింటిలో శబ్దముచేయదు. కాబట్టి దొంగలు పారిపోరు. అందువల్ల పోలీసులు నిశ్శబ్దముగావచ్చి దొంగలను పట్టుకొన వీలగును.

శిశుగురి మరణములకు కారకురాలగుస్త్రీ

ఐర్లండు దేశములో ఒక స్త్రీయొక్క కూతురు ౧౫ యేండ్ల వయస్సులో యింటినుండి పారిపోయి విచ్చలవిడిగ ప్రవర్తించుచుండెను. ఆబాలికతల్లి మరణించునపుడు ,,నీసా గసుతల్లి ఆకర్షింపబడువారందరు చచ్చిపోవుదురు గాక'' యని శపించెను. కుదరు పదియేండ్లతర్వాత యిప్పుడు ఆశాపముసంపూర్ణముగ నిజమాయెను. ఆమెనుచూచి ఆరు మంది మోహించిరి, వారందరును మరణించినారు. ఆమె మొదట అండమనుపోయి అక్కడ ,,లోక్'' అను ఫ్రెంచిస్వానిని కట్టుకొనెను ఇంతలో మరియొక ఫ్రెంచివాడు దానిపై కన్నువేసెను. మొదటివాని జట్టులోనివారు ఇదిసహింపక రెండవవానిని చంపివేసిరి. ఇదేవిధముగ ఆమెనుప్రేమించిన రెండురెండు పక్షములవారికి కలహమేర్పడి దారిలోవారే కొట్టుకొనిచచ్చినారు. ఇప్పుడామె టూలన్ ప్రాంతీయుడగు ఒకయువకునితోనున్నది.

చచ్చినవాడు బ్రతుకుట

౯ నెలల క్రిందట ఛార్లెస్ క్రింట్ అనువతడు కనబడలేదు. ఒకరోజు కాలువలోనుండి శవము బైటికితీయబడెను. దానిని గూర్చిన పంచనామాలో ఛార్లెస్ ప్రింటు సోదరుడు శవము ఆఛార్లెస్ ప్రింటు అనువాతనిదేయని చెప్పెను. యితరసాక్ష్యముగూడ దినిని స్థిరపరచెను. కాబట్టి ఛార్లెస్ ప్రింటు అనువతడు మరణించినట్లు రిజిస్టరులో వ్రాసుకొనబడెను. ఇట్లుపోగా ఒకనాడు ఆఛార్లెస్ తమ్ముడు ఎక్కడికోపోవుచుండగా ఎదురుగావచ్చిన మనుష్యుడు తనఅన్నవలె అతనికి కనుపించెను. ఛార్లెస్ యొక్క తమ్ముడు ఆకనపడునది అన్నగారి దయ్యమేమోయని భయపడెను. ,,ఛార్లెస్' అని భయముతో పిలిచెను. ,,ఏమియీభయము''? అని ఛార్లెస్ జవాబు యిచ్చెను. నిజముగానతడు ఛార్లెసే. తర్వాత కొరోనరు వద్దకుపోయి తాను చావినట్లు రుజావు చేయించుకొనుటను, రిజిస్టరులోచచ్చినట్లువ్రాయబడినమాటను తీనివేయించుటకును ఛార్లెస్ పడిన అవస్థ ఆవస్థకాదు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్,

హైదరాబాదు - దక్కన్.

అన్ని తరగతుల స్త్రీల సౌకర్యార్థము మేము తగిన అర్హతగల అధికారిణియొక్క నిగ రాని క్రింద ఈమధ్య మంచిపర్దా యేర్పాటులతో స్త్రీశాఖ నొకదానిని ప్రారంభించినాము. తమ సొంత బ్యాంకింగు వ్యవహారమును స్వయముగా జరుపుకొనదలచియు, తగిన సౌకర్యములు లేనందు వల్ల అట్లు జరుపుకొనజాలని హైదరాబాదు స్త్రీలు యిప్పుడు ఈశాఖద్వారా తమ ధన వ్యవహార ములను త్వరగాను, సుఖముగాను జరుపుకొనవచ్చును. మేము చేసిన ఈ క్రొత్త యేర్పాటు హైద్రాబాదులో ఇంతవరకెన్నడుగాని చేయబడనట్టిది. అన్ని తెగల స్త్రీలు వారికి మేము చేయ దలచిన సహాయమునకు మమ్ములను అభిమానించి ఈ విషయములో మా సేవవలన లాభము పొందెదరు గాక.

పాలిసీలు హాలీనాణెములో నివ్వబడును

'స్టార్' పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హాలీలో జారీచేయ బడును. అపాయకాల విస్తరణ, ఆకస్మికప్రమాద మరణము వలన రెండింతలలాభము, శాశ్వత అశక్తతలాభములు, సర శమైన సరెండరువిలువలు, గ్యారంటీ చేయబడిన బోనసులు, యింకను యెన్నియో లాభములు గలవు. వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి. అస్యూరెన్సు

కంపెనీలిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి —హనుమకొండ(దక్కను)

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్
c/o గోలకొండ పత్రిక

—చదువుకొన్న ఏజంట్లు కావలెను.—

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణము.

స్థాపితము 1923

బ్రాంచీలు: కాకినాడ, హైదరాబాదు, బెజవాడ, ఏలూరు

సబ్ ఆఫీసులు: సామర్లకోట, రాజమహేంద్రవరము,

క్రొత్త షేర్లు జారీచేయుట

అధికారము పొందిన మూలధనము   రు ౧౦,౦౦,౦౦౦

(ఇవి వాటా 1 కి రు 100 చొప్పున 10,000 వాటాలుగ విభజించబడినవి)

జారీచేయబడిన మూలధనము	రు ౧౫౧,౦౦౦
చందా వేయబడిన మూలధనము	రు ౧,౩౫,౭౦౦
వసూలు చేయబడిన మూలధనము	రు ౧,౧౯,౩౫౦

ప్రస్తుతము జారీచేసిన మూలధనము   రు ౭,౮౯,౦౦౦

రు ౧౦౦లు విలువగల వాటా ౧కి ప్రస్తుతము వసూలుచేయదలచిన మొత్తము రు ౫౦ మాత్రమే.

అప్లికేషనుతో యివ్వవలసిన మొత్తము	రు౧౦
అల్లాటుమెంటు చేసిన మూడు నెలలలోగా యివ్వవలసిన మొత్తము	రు౨౦
తరువాత ఆరు నెలలలోగా యివ్వవలసినది	రు౨౦

ఈ బ్యాంకు పదిసంవత్సరములు జయప్రదముగా పనిచేసిన మీదట రాబోవు రిజర్వుబ్యాంకు షెద్యూలులో మెంబరుగా చేరుటకును, ఆంధ్రదేశమందంతటను యింకను ముఖ్యపట్టణములలోను బ్రాంచీలను స్థాపించి వ్యాపారస్థులకు సౌకర్యములు కలుగజేయుటకును మూలధనము హెచ్చుచేయుట అవసరమైనది. ఇట్టి అవకాశమును ఆంధ్రులు ముఖ్యముగా ఉపయోగించుకొని వాటాలను విరివిగా కొనగోరుచున్నాము.

ఈ బ్యాంకు యింతవరకు గత 10 సం॥ రల పైని సగటున నూటికి నెలకు ముప్పావల వంతున లాభమును పంచిపెట్టినది. షేర్లు బరాబరిని యివ్వబడును.

వివరములు, ప్రాస్పెక్టస్సు, అప్లికేషను ఫారములు కావలసినవారు హెడ్డుఆఫీసుకుగాని బ్రాంచీలకుగాని వ్రాసిన బడయగలరు.

అపాయసూచన

అన్నముమీద అహితవు, అజీర్తి, చిరాకు, మలబద్ధకము, వీర్యనష్టము మొదలగు లక్షణములు ప్రాణోపద్రవకరమగు శత్రువు నీమీద వచ్చి పడుచున్నదని తెలుపు,

అపాయసూచనలు

పయివ్యాధులలో దేనిచేనైన బాధపడు దురదృష్టము నీకు తటస్థించినచో జగత్ప్రసిద్ధిగాంచిన మా

ఆతంకనిగ్రహమాత్రలు

సేవించి నిన్నును, నీకుటుంబమును, నీదేశమును కాపాడుకొనుము.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసి,
౨౭, బ్రాడ్వే, మద్రాసు.

ప్రకటన.

యిందుమూలముగా మీకు తెలియజేయునది యేమనగా జి. సత్యనారాయణగారు, స్పెషల్ రిప్రజెంటెటివ్, సికంద్రాబాద్. వారిని కంపెనీ సెర్విసునుంచి ౧౯-౭-౩౮ నుంచి తీసివేయడమైనది గనుక కంపెనీ సంబంధమైన వ్యవహారములు వారితో జరుపుటగాని, కంపెనీ సంబంధమైన ద్రవ్యము వారికి యిచ్చుటగాని చేయకూడదు.

బి. నరసింహాం,
మేనేజరు.

గోలకొండపత్రికా కార్యాలయమున్న వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్చుల విషాదనాటకము	1-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
పంఘోష్ఠి ఘోర్జలా	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
శ్రీశ్రీకంఠరాయ శతకము	0-1-0
ఒక్కొంటిపోర [illegible] (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-6
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కార్డులు [illegible] 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు,—
గోలకొండపత్రికాలయము తూపుబజారు
హైద్రాబాదు (దక్కన్).

చిరకాలమునుండి బాధించుచున్న మూత్ర వ్యాధులకును శేగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము


గనో కిల్లర్ (రిజిష్టరు)

ఈ యౌషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగని యెడలను, యింజక్షనులవలనను, వాక్సినులవలనను గూడ లాభము లేకపోయిన యెడలను కడపటి ప్రయత్నముగా మా గనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు. పెక్కుయేండ్లనుండి యున్నను లేక క్రొత్తగా కలిగినను ఏరకము శగ సంకటమైనను మరేట్టి మూత్రవ్యాధులైనను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పకకుదుర్చును మూత్రము ధారాళముగా వెడలును మూత్రముపోవునప్పుడు కలుగుమంట, తగ్గిపోవును మూత్రనాళమునందలి వాపు తీసిపోవును శగవ్యాధి(గనోరోకసు) వలన మూత్రము బొట్టుగాపడుట మేహరోగముకలన మూత్రద్వారమునుండి పోవు తెలుపు, మూత్రద్వారము యొక్క వాపు, మూత్రద్వారముయొక్క చుట్టువుండు పొరయొక్క వాపు, మూత్రాశయముయొక్క వాపు, లేక మూత్రపుత్తియొక్క వాపు, నరములజబ్బు, మన్నగువ్యాధు లన్నియును స్త్రీలకును పురుషులకును గూడ గనోకిల్లరు వలన కుదురును వీర్యము (సెమను) పోవుట, మూత్రవ్యాధులు మున్నగునవిగూడ దీనివలన కుదురును ౫౦ మాత్రలుగల సీసా ఖరీదు రు ౩-౦-౦ వి పి చార్జిప్రత్యేకము

కృత్రిములు చూచి మోసపోకుడు „కోడి” మార్కు గమనింపుడు.

అడ్రసు:—డాక్టరు డి. యన్- జస్సాని గిర్‌గామువెనక రోడ్డు,బొంబాయి ౪.

Agent.—D. J. PAREKH & Co, Station Road, Secunderabad



ఎవరుగాని యింతవరకు మాఆటోగులాబిని గురించిగాని, హినోనుగురించిగాని వినియుండలేదు దానిపరిమళము ఆనందము నిచ్చును తామరతైలము ఎంతచేసి తామరనుగాని అర గంటలలో నొప్పి,మంటలను కల్గించక సేకుదుర్చగలదు ఈరెంటిని అంతటవ్యాప్తిచెందించుటకై ౧-౭ ఆటోసీసాలను లేక ౧-౫తామరతైలం బుడ్లను ఒక్కసారి రూ ౨-౫-౦ లకు కొనువారికి ఒకడబ్బీ వెతిగయారము బ్యాండుతో ఒక ఇస్పెంటు పాకెటుగడియారము గొలుసుతో సరియైనగంటను ౧౦ ఏండ్లవరకుగ్యారంటీగా చూపగలఒకటి, హైంపీకున్న బంగారుపూత నిబ్బుగల మంచిస్వరాజ్య ఫౌంటెన్ పేనా ఒకటిన్ని, బ్యాటరీతో ఒక టార్చిల్యాంపు లేక బ్లేడ్సు,బ్రష్షు సబ్బులతో ఒకసేఫ్టిరేజరు ఉచితముగ యియ్యబడుచున్నవి. ప్యాకింగుపోస్టేజిఛార్జీలువేరే (తృప్తి లేనిచో ఖరీదువాపసు) పత్తా ఇంటర్నేషనల్ ట్రేడింగుకో, పోస్టుబాక్సు నెం. ౭౩౧౭ కలకత్తా

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు.— „మేనేజరు గోలకొండపత్రిక” హైదరాబాదు, అని వ్రాయుడు.

అభ్రోటాప్రశ్నలు— అయిదుప్రశ్నలు వ్రాసి కవరు ౧౦రోజులలోపు పంపిన కరణమింపగలము ఫలితములు వ్రాయబడును. పదరుఫలితము మీపేరక నక్షత్రమునకలిపి రు ౧-౮-౦ లు వీ పీ గా పంపుదుము సం॥రఫలితం, పెండ్లివారి రు౧-౨-౦ గ్రహములస్థానివారణయంత్రం రు ౩-౪-౦ శ్రీసరస్వతీ జ్యోతిషాలయం, సేమానిసోమేశంశర్మ దేవాలయం వీధి, కాకినాడ.

భగవాన్‌లాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము
మున్సిక్‌మార్జ్ హైదరాబాదు

మావద్ద అన్ని విధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు కుంకుమపూవు చాయిసబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును.

బి. జి. చిమలిగి,
గౌలిగూడ, హైదరాబాదు (దక్కన్)

మార్కండేయ రికార్డులు

భక్తిప్రధానమైన మార్కండేయ చరిత్రమునుగూర్చి శ్రీయుత పుత్సలధనర్జానుగారి హరికథను మేము పదిరికార్డుల యందు పాడించియున్నాము. కథకులు మేఘగర్జనమువంటి శారీరధ్వని, పసిపిల్లకైనను బోధపడు వచోధారణి ఒడలుపరవశము నొందించు రసావేశముగలవారు ఈహరికథ సెట్టు ఏ యింటియందుండునో, ఆయింట వేలకొలదిజనులతో ప్రత్యక్షముగ హరికథాకాలక్షేపము జరుగుచున్నట్లేయుండును

౧౦ రికార్డులసెట్టువెలయా రూ౧౨-౦ లు.

శ్రీకృష్ణాభవన్ రెస్టారెంట్

రుచ్యమగు ఫలాహారములు, మంచిభోజనము ప్రయాణీకులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చౌకవెలలలో లభించగలవు స్టేషనరీ సామానులుగూడ ఇచట అమ్మబడును.

కే. యన్ కృష్ణయ్య ప్రొప్రయిటర్
అజీజ్ బిల్డింగ్, “సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్” ఎదుట,
కింగ్‌కోటిరోడ్డు హైదరాబాద్ (దక్కన్).,

డొంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనను

పోగొట్టును.

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యముగలిగించును.

ఒకబుడ్డి వెల ౧ రూపాయి,
పోస్టుఖర్చులు ౯ అణాలు,
ఎల్లచోటులందును దొరుకును.

K. T DONGRE & Co,
GIRGAUM, BOMBAY

టెలిఫోన్ నెం ౫౭౬ టెల్గ్రాం క్లాథ్.

మీరును మోటారుసైకిలెందుకు పొందకూడదు?

నేడే

ఆర్. ఆర్. గోపాల్, క్లాత్ మర్చంట్, అలావుద్దీన్ బిల్డింగ్, పత్తర్‌గట్టినుండి
౫ రూపాయల బట్టలుకొని „ప్రైజు టిక్కెటు” పొందుడి
మీరు ఒకసారి పొందిన బహుమతిటిక్కెటు, సరిగా రెండునెలల—
(పలరెండవరోజు దీయు డ్రాయింగ్సులో చేరగలదు
ఇటుల, ఒకసారేగాదు—౩౧ సార్లు బహుమతిపొందు నవకాశముగలదు
చివర బహుమతి ఒక విలువగల యొక మోటారుసైకిలు గాన, త్వరపడుడి—
ఎంత యాలసింతురో అంత బహుమతి పొందునవకాశముల పోగొట్టుకొను వారలగుదురు.
జిల్లాల మహాశయులు
వి పి ద్వార సరుకు తెప్పించుకొని బహుమతి పొందవచ్చును—
బహుమతుల వివరములు, స్థానిక పత్రికలలో గానవగును.
ఆర్.ఆర్. గోపాల్ క్లాత్ మర్చంట్, అలావుద్దీన్ బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాదు (దక్కన్)

REG. No N 45

Reg. No M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy